



"నేనం నాగేశ్వరావునే అవ్వాలి నాను. కాదూ కూడదంటే సాకిరేవు పెర్లోపడి నస్తాను. నా బొందికి కళేణం పెయ్యండి," — అని తెగేసి చెప్పేసి.... అంతవరకూ తలు పుకానుకునించున్న సీతాలు విసురుగా వెనక్కితిరిగి పాక లోంచి బయటికెళ్ళిపోయింది.

సీతాలు అమ్మా, అయ్యా మొహా మొహాలు చూసుకున్నారు. దిమ్మెరోయి నట్టు కూచున్నారు. పొద్దుట్నించీ కూతు తికి నూరిపోసిందంతా గోదాట్లో కలిసి పోయింది. మేనత్త కొడుకుని చేసుకో టానికి సీతాలు ససేమిరా ఒప్పుకోలేదు.

చాకలెంకడికీ రత్తమ్మకీ పిల్లలు పోగా పోగా — "వొడ్డికాసులోడి ధర మాన" సీతాలుపుట్టి బతికి బట్టకట్టింది. చాకలి పనేవిటో ఎరక్కుండా పదహా రేళ్ళు పెరిగి ఈడొచ్చి విరబూసిన బంతిచెట్టులా తయారైంది. సీతాలు నిగ నిగలాడే నేరేడుపండు నలుపు. ఎత్తరి. చందమామలంతేసి కళ్ళు, జెర్రిగొడ్డంత జడ. ఎప్పుడూ గంజిపెట్టి ఇస్త్రీచేసిన తాబొందులే కడుతుంది ఎప్పుడేనా ముచ్చటకి.... ఏ కరణంగారికూతురిదో, మునసబుగారి కోడలిదో, పెద్దపెద్ద పూలచీరకట్టి .. కాటుకెట్టి .... బొట్టెట్టి సింగారించుకుంటే .... "అమ్మోరులాగ" మిడిసిపడిపోతుంది. చాక లెంకడంటే వూళ్ళో పెద్దలందరికీ తల్లోనాలిక. ఆ అభిమానంచేత ....సీతాలిమీదింకా మొగ మారాజుల కళ్ళుపళ్ళేదు.

అసలు సీతాలు పుట్టేటప్పటికే — మేనత్తకొడుకు కొండయ్య .... ఆరేళ్ళ వాడు...సీతాలుకోసమే పెరుగుతున్నాడు. ఎంకడిఅప్ప మంగమ్మ మొగుడుపోయిం తర్వాత మూడు మువ్వుకెళ్ళక తోడబుట్టిన వాడి పంచచేరింది. కొండయ్యబాబుకి రెండెకరాల వరివండే పొలంవుంది. మంగమ్మ రెండో పెళ్ళి చేసుకుంటే మొగుడి పొలంమీద హక్కులన్నీ వది లేసుకోవాలన్నారు తెలిసినవాళ్ళు.

మంగమ్మ వయస్సులోకూడా చిన్నదేం కాదు. అయినా ఎంకడు సంబంధాలు చూడాలని ప్రయత్నించాడు. మంగమ్మ వొప్పుకోలేదు. "మొగుళ్ళేకపోతే బతకొచ్చుగానీ....ముద్దలేకపోతే బతకలేం. ఏటికేడాదీ రెక్కలకష్టంమీద జరగా లంటే లాభంలేదు." అనేసింది. ఎంక డికికూడా చెల్లెలిగుణం నచ్చి — "సెబాసు మంగీ! ఏల కిలువజేసే మాటన్నావే." అని మెచ్చుకున్నాడు.

ఐదారు నెలపాటు వదినా మరద ళ్ళిద్దరూ బాగానేవున్నారు. తర్వాత్తర్వా తేవో ఎలకమీదాపిల్లి మీదాదెప్పుళ్ళు ప్రారంభమయ్యాయి.

"ఆడోళ్ళు కీసులాడుకుంటున్నారని" గ్రహించి ఎంకడు చెల్లెలికోసం వేరే పాకవేసి....తగూ తీర్చేశాడు. మేనల్లుడి పొలంమీద పెత్తనమంతా ఎంకడిదే వేరుపడ్డాక ఆడవాళ్ళకి అభిమానాలు పుట్టుకొచ్చాయి. సీతాలు పుట్టింతర్వాత తేకరాలింకా ఎక్కువయ్యాయి. నా కోడ లంటే....నా అల్లుడని .... ముచ్చట్లతో, వేళాకోళాలతో .... కాలం గడుపు తున్నారు.

కొండయ్యకి సీతాలంటే ఎంతో ముద్దు. చిన్నప్పుడు దాన్ని ఎత్తుకు మోసి....ఆడించి....నడిపించి.... నవ్వించి .... తెగ సంతోషించేవాడు. మంగమ్మ కొడుకునిచూసి నవ్వుతూ — "ఎందుకూ దాన్ని చూసుకుని అలా మురిసి ముక్కలౌతావు! పెళ్ళాన్ని బాగా తన్ని లొంగదీసి నీ చెప్పు చేతల్లో ఎట్టుకో." అనేది.

"అదే మొగుడిసెవులు మెత్తే నదిలే. ఏంటనుకున్నావో! నా బిడ్డ బంగారం ముద్ద." అని కూతుర్ని తెగ పొగుడు కునేది రత్తమ్మ. చాకిరేవులోంచివచ్చి — వాకిట్లో నులకమంచానికడ్డంగా పడు కుని మధ్య మధ్యలేచి చుట్టకాలుస్తూ — ఆడవాళ్ళ కబుర్లు సంబరంగా వింటూ వుండేవాడు ఎంకడు.

అంత నిశ్చింతగా గడిచిపోయాయి పదిహేనేళ్ళు.

కొండయ్య మంచి పనివాడయ్యాడు. చాకిరేవూ....వ్యవసాయం .... రెండూ చక్కబెట్టుకుంటున్నాడు. మేనల్లుడి పొలం రెండకరాల్ని నాలుగెకరాలు చేశాడు ఎంకడు. అందరిమధ్యా సీతా లికి అతిగారాబం విడిచిన గుడ్డమడత బెట్టడు. కష్టమంటే ఎరగదు....సీతాకోక చిలకలాగ .... సినిమా బొమ్మలాగ సింగారించుకుని వూరంతా తిరిగొస్తుంది. వాళ్ళమ్మతు ఏపూట కాపూట గిన్నెలో అన్నంపెడితేగానీ తిండికి కూర్చోదు. తిన్నగిన్ని కడగదు. — "దానికేం మారాణి! నాలుగెకరాల పొలంవున్న మొగుడు." అని సాటి పిల్లలంతా సీతాల్ని చూసి వుక్రోషంతో మూతులూ ముక్కులూ విరుచుకుంటూ వుంటారు.

సీతాలుకీ కొండయ్యకీ వైభవంగా పెళ్ళి చేసెయ్యాలని పెద్దవాళ్ళ ముగ్గురికీ ఆరాటంగావుంది. కొత్తగా కొన్న పొలం అప్పు తీర్చటంలో రెండేళ్ళ నించీ పెళ్ళి వెనకపడుతూ వచ్చింది. "ఇంట్లో సమ్మంధం కంగారెందుకూ ,

ఇయ్యాల కాకపోతే రేపు. ముందు అప్పులు తీరనియ్యండి." అని ఆడ వాళ్ళకి నచ్చచెప్తూ వస్తున్నాడు ఎంకడు. ఆ పెళ్ళి ... కొండయ్యకి.... సీతాలుకి.... ఒక తియ్యటి కలలాగ వుంది.

* * *

ఐదారేళ్ళల్లక్రితం ఎ...క్కణ్ణించో నాగేస్రావు కాపరం వచ్చాడావూరు. బెజవాడ నించొచ్చాడన్నారు కొంత మంది. కాకినాడనించన్నారు కొంత మంది. మొత్తానికి బస్తీనుంచే వచ్చాడా పల్లెటూరికి. మనిషి నీరుకావి గుడ్డలాగ ఎర్రగావుంటాడు. పొడుగులాగులు తొడిగి బొమ్మల కోట్లేస్తాడు. ఎప్పుడూ కాళ్ళకు రబ్బరు చెప్పులుంటాయి. సిగరెట్లు తెగకాలుస్తాడు. చూడ్డానికి షోగ్గా, సినిమా హీరోలాగ వుంటాడు.

నాగేస్రావు వచ్చి .... వూరుకి తూర్పువేపున చిన్నపాక వేయించి లాండ్రీ ప్రారంభించాడు. అక్కడే బోడెమ్మహోటలూ .... సైకిలుషాపూ, పేకాటపాకా .... వున్నాయి. మఱ్ఱిచెట్టు కింద రిక్షావాళ్ళూ .... అరటి పళ్ళవాళ్ళూ అయిసుకుర్రాళ్ళూ అందరూ చేరతారు. పగలంతా అక్కడ సందడిగానే వుంటుంది. తామరాకులు తేలే ఆ చెరువూ....దానివొడ్డున .... పెద్ద మఱ్ఱిచెట్టూ తప్ప ఆ వూరికి అందాలేమీలేవు. సౌకర్యాలూలేవు. డబ్బుగల వాళ్ళంతా పేకాడుకుంటూ వుంటారు. లేకపోతే ఏదైనా బస్తీపోతారు. ఆ వూరుకి....ఆ మనుషులకి హుంషారు కలిగించేది పేకాట తర్వాత.... పంచాయితీ ఎలక్షన్లే. ఆ ఎలక్షన్లు అయిపోయింతర్వాత వూరు చచ్చిపోతుంది. ఆ చావులోంచి కొంచెం వూపిరిపోసేవి సినిమా కబుర్లు. ఆ ఊళ్ళో ఆడవాళ్ళూ .... కుర్రకారూ .... సినిమాల మూలాన్నే బతికివున్నారు. రాత్రీ పగలూ.... ఇంటా బయటా .... ఎప్పుడూ సినిమాకబుర్లే చెప్పుకుంటూ వుంటారు.

నాగేస్రావు ఆ వూరొచ్చిన నాలుగైదు రోజులకి – "మీ వూరిలాగుందేంటి?" అన్నాడు.

"ఇంకెలా గుండాలి?"

"ఎలా గుండాలా? ఫస్టు క్లాసు గుండాలి. కంకర్రోడ్లుండాలి. ఆసుపత్రుండాలి. ఐస్కూలుండాలి. లయిబ్రీవుండాలి ...."

"ఓ యబ్బో! అయ్యన్నీ గవర్నమెంటోడు సెయ్యాల."

"గవర్నమెంటో డెవడు? మనవే."

"మనవా? హోర్నీ! బలేగన్నావ్."

"మీ ప్రెసిడెంటుగారేం చేస్తాడు?"

"రోజూ రిషాక్కెక్కి తాడేపల్లిగూడెంఎల్తారు. ఆయన కెన్నియాతన్లు. ఇంకేం సెయ్యగల్డు?"

"పోనీ అయ్యన్నీ లేకపోయినా ఫర్వాలేదుగానీ .... అందరూ డబ్బుగలోళ్ళే రెండెసెకరాలమ్మేసి ఒకసినిమా హాలన్నాకడితే ఎంత బాగుంటుంది!" అన్నాడు నాగేస్రావు. వినేవారు నాగేస్రావు సలహాకి చాలా సంతోషించారు.


# ప్రగతి నికేతన్

బాల బాలికల కాన్వెంటు స్కూలు

సూర్యారావుపేట : : విజయవాడ-2

★ నర్సరీ, 1 వ తరగతి నుండి మెట్రిక్ వరకు తరగతివారీగా తెలుగు మరియు ఇంగ్లీషు మీడియములలో శిక్షణ ఇవ్వబడును.

★ 1 నుండి 7 వ తరగతి వరకు గవర్నమెంటు వారిచే రికగ్నైజు చేయబడిన తరగతులు కలవు.

★ ఆధునిక సౌకర్యములతో హాస్టలు కలదు.

★ క్రమశిక్షణ & వ్యక్తిగత శ్రద్ధ మా ప్రత్యేకతలు.

యలమంచిలి చంద్రశేఖర్ M. A; B. Ed; L. S. G. D.
ప్రిన్సిపాల్.



# ఆయుర్వేదౌషధములు.

శాస్త్రీయముగాను నమ్మకముగాను తయారుచేయు సంస్థ.

# వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.

చింతలూరు.

ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందంతటను బ్రాంచిలు. ఏజన్సీలు కలవు.

ఆ కబురు ఊళ్ళో సగంమందికి చెప్పాడు—"ఎంతైనా బస్తీవోడు. అది కనిష్ఠ.తెలుస్తయ్యా." అని తెగ మెచ్చుకున్నారు కొంతమంది కుర్రకారు.

బస్తీలోలాగానే ఆ వూళ్ళో లాండ్రీకి పని బాగా సాగిపోతోంది. అర్జంటుగా నిముషాలమీద....చీరెలూ.... పంచెలూ.... చొక్కాలూ....అన్నీ ఇస్త్రీచేసి ఇచ్చేసాడు నాగేస్రావు. వారం రోజులకే గొప్పపేరు వచ్చేసింది ఊళ్ళో. అతను ఇస్త్రీచేస్తే మూలుగుడ్డయినా సిల్కులా మెరిసిపోతుందనీ, నెల రోజులదాకా నలగదనీ....పాతగుడ్డ సరికొత్తదానిలా తయారౌతుందనీ....ఊళ్ళో సగంమంది నాగేస్రావు లాండ్రీకి ఎగబడటం మొదలుపెట్టారు.

నాగేస్ర్రావుకి తల్లితప్ప చేతికి సాయం ఎవ్వరూలేరు. ఆ తల్లికూడా చాలాముసలది. కష్టపళ్ళేదు. ఇస్త్రీపెట్టిలో బొగ్గులుపోసి ఎర్రగాకాల్చి ఇస్తుంది. కూడూకూరా వొండుతుంది. ఇస్త్రీచేసిన బట్టలు ఇళ్ళకిచ్చి డబ్బులు తీసుకొస్తుంది. అంతేగానీ చాకిరేవు పని చెయ్యలేదు. లాండ్రీకొచ్చే గుడ్డలు ఉతకటానికొక మనిషికోసం వాకబుచేశాడు నాగేస్రావు. ఎవరో ఎంకణ్ని అడగమన్నారు. అడిగాడు నాగేస్రావు. కొండయ్యా సరే నంటే పని కొప్పుకున్నాడు ఎంకడు.

రోజూ సాయంత్రంవేళ ఎంకడే చాకిరేవులోంచి తిన్నగా లాండ్రీకిపోయి బట్టలప్పజెప్పి వచ్చేవాడు. ఒకనాడేదో పొలం పనిమీదపోయారు కొండయ్యా ఎంకడూ బట్టలింట్లోపడేసి. "వొలే సీతా! నా తల్లి .... ఈ వొక్కపూటకి బట్టలిచ్చి రాయేఅమ్మా!" అని కూతుర్ని బతిమాలింది రత్తమ్మ.

"మరే! నేనెందుకెల్తామా? కావాలంటె నువ్వెల్లు. లేకపోతే అత నెల్లమమ." అని మొండికేసింది సీతాలు.

"నా తల్లివి కాదూ?....ఇంకెప్పుడూ ఎల్లొద్దులే పాపం....నాగేస్రావు గుడ్డల కోసం సూస్తావుంటాడే." అంది రత్తమ్మ.

సీతాలు మనసులో మెరుపు మెరిసింది—"సరే! ఎల్తానే," అంది నవ్వుమొహంతో సీతాలు నాగేస్రావుని చాలాసార్లు చూసింది. అతని అందానికి.... నాజూకుతనానికి మురిసిపోయింది. "ఇంత అందమైనోళ్ళు సినిమాల్లో అన్నా వుంటారా?" అని తెల్లబోయింది ఎలాగైనా నాగేస్రావుతో మాట్లాడాలని చాలాసార్లు ఉబలాటపడింది. ఎప్పుడూ సమయం కుదరలేదు. ఆ రోజున వాళ్ళమ్మ వెళ్ళమంటే సీతాలుకి చాలా సంతోషంవేసింది.

"ఇంకా నిలబడ్డావెందుకొలే?" అని


సంక్రాంతి పర్వదినాన మా అభిమానులందరికీ అభినందనలు

పరిశుభ్రమైన పదార్థములు ● పసందైన వంటకాలు

ఎయిర్ కండిషన్ ఫోన్ నెం 2686

భోజన వసతులుగల

# శ్రీ కనకదుర్గా గార్డెన్ హోటల్

మిలిటరీ భోజన విశ్రాంతి భవనము

ఏలూరు రోడ్డు : : విజయవాడ-2

వివాహాది శుభకార్యములకు ప్రత్యేక ఏర్పాట్లు గలవు

నాచురల్ గార్డెన్‌లో డిన్నరు పార్టీల ఏర్పాట్లకు మా ప్రత్యేకత

మానేజింగు పార్టనర్

మొవ్వ వెంకటేశ్వరరావ్

వాళ్ళమ్మ బట్టలమూట అందించబోతే – "ఛీ! ఇలాగేనా! మొకానికి పౌగ్ర రాసుకోనీ." అంటూ గబగబా మొహం కడుక్కొచ్చి....రోజుకన్నా ఎక్కువ పౌడర్ రాసుకుని .... వేలెడెడల్పున కాటుక పెట్టుకుని....బొట్టు దిద్దుకుని.... ఇస్త్రీ తాబొందు కట్టుకుని ... సిల్కు పైట సెల్లా వేసుకుని....ముద్ద మందార పూలు గుత్తికట్టి తల్లో దోపుకుని .... అద్దంలో మొహంపెట్టి అందం చూసుకుంటూ కూచుంది.

"మొగుడికాడి కెళ్లన్నట్టు ఏంటే ఈ సింగారం?" అని మంగమ్మ కోడలి బుగ్గమీదో పోటు పొడిస్తే సీతాలు అద్దంలోంచి బయటపడి — "పోల్లే అత్తా! నీకెప్పుడూ ఆ వూసులే." అని మూతి తిప్పుకుని బట్టలమూట సొగసుగా చంకనపెట్టుకుని బయల్దేరింది. నడుస్తూ వుంటే సీతాలుకేవిటో గాభరాగావుంది. నాగేస్రావు దగ్గిరి కెళుతున్నాననుకుంటే గుండెల్లో ఎందుకో గుబులుగావుంది – "అసలు నాగేస్రావుతో ఎల్లాగ మాటాడ్డం? బస్తీవోడు. యావంటాడో! ఏం తప్పరతాడో! నన్నుచూసి అందవైందే అనుకుంటాడేవో!" చచ్చేసిగ్గు ముంచుకొచ్చింది. పరిగెట్టి వెనక్కెళ్ళిపోదామా అనుకుంది. మనసు ముందుకే లాక్కెళ్ళింది. పెళ్ళినడక నడుస్తూ .... నేలచూపులుచూస్తూ లాండ్రీపాకముందు కెళ్ళి నించుంది. నాగేస్రావు సిగరెట్టు కాలుస్తూ అప్పుడే పాకలోంచి బయటికి రాబోయి గుమ్మంలో ఆగిపోయాడు. తెల్లటి లుంగీమీద కంపెనీ బనీను వేసుకున్నాడు. ఆ ఒక్కచూపుకే తబ్బుక్కుమన్నట్టు ఎంతో షోగ్గా కనపడ్డాడు.

సీతాలు సిగ్గుపడి తల వొంచేసుకుంది. "ఇస్త్రీ చెయ్యాలా? ఎప్పుడు కావాలి?" అన్నాడు నాగేస్రావు పలకరిస్తూ.

సీతాలు తల కొంచెంపైకెత్తి .... "ఊహూ! గుడ్డలుతెచ్చాను." అంది ఎలాగో నోరు పెగుల్చుకుని.

"ఉతుకుగుడ్డలా?" అన్నాడు మళ్ళీ. సీతాలు పూరిగా తలెత్తి కొంచెం కళ్ళు వాల్చుకుని- "ఎంకరి కూతుర్ని. మా బాబు పొలంకాడున్నాడని....మా అమ్మ పన్నట్టికెల్ల మంది గుడ్డలు." అంది ధైర్యంగా.

"నువ్వా?....చెప్పవే? లోపలికిరా! అమ్మా! ఈ పిల్లొచ్చిందిచూడు." అని గట్టిగా కేకపెట్టి... సీతాలు తెచ్చిన గుడ్డలన్నీ లెక్కచూసుకున్నాడు నాగేస్రావు.


లాండ్రీపాక కాటాకుల్దే అయినా లోపలికెళ్ళిచూస్తే మతిపోయింది సీతాలుకి. పెద్దబల్లమీద ఇస్త్రీపెట్టి వుంది. దాని దగ్గిర బోలెడు గుడ్డలున్నాయి

Grams:

Phone: Office 7699
Resi 7158

K. L. N. PRASAD AGENCIES


DEALERS IN:



OIL ENGINES, PUMPSETS
MOTORS & ELECTRICAL
GOODS

Park Road
VIJAYAWADA-1


H. O Machilipatnam




Authorised Dealer:

FIELD MARSHAL, AJCEET OIL ENGINES BATLIBOI
TEXMO, GEECO & B. B. C. MOTORS D P' F. PUMPS





చిన్న బీరువా .... ఇస్త్రీచేసిన బట్టలన్నీ ముద్దొచ్చేలాగ సర్దుతున్నాడు నాగేశ్వరావు. వచ్చే వాళ్ళు కూర్చోటానికో బెంచీవుంది. ఓ పేదరకుర్చీకూడావుంది. ఇక అలికిన గోడల్నిండా ఎన్ని బొమ్మలో! సీతాలు ఆశ్చర్యపడుతూ కళ్ళతో చదవటం మొదలుపెట్టింది. "సావిత్రీ, జెమునా, నాగేశ్వరావూ, సూరేకాంతం, నాగేశ్వరావూ, నాగేశ్వరావూ, ఏడుకొండలదేవుడూ, ఇజె లలితా, నాగేశ్వరావూ, వైజయంతిమాలా, ఆంజనేయులువారూ, సత్యసాయిబాబా, రేలంగి, నాగేశ్వరావూ, పద్మనాభం, నాగేశ్వరావూ, అబ్బ! ఎన్ని ఫొటోవులో!" చుట్టూ నాలుగ్గోడలూ కలియచూసి తెగ ఆశ్చర్యపోయి—"ఏమ్టి వోరి బొమ్మల్లేవేం?" అంది సీతాలు సిగ్గుపడుతూనే.

సీతాల్ని ఎగాదిగాచూస్తూ నించున్న నాగేశ్వరావు అదోలానవ్వి—"నాకు నాగేశ్వరావిష్టం." అన్నాడు.

"ఏం ఎన్టీ రామారావంటే ఎందుకిష్టంలేదూ?" అంది సీతాలు సిగ్గుమర్చిపోయి సూటిగాచూస్తూ.

నాగేశ్వరావు మళ్ళానవ్వి - "ఇష్టంలేదని నేనన్నానా?" అన్నాడు.

"మరి అదిబొమ్మ లెట్టలేదేం?"

"అది నా యిష్టం." నవ్వాడు.

సీతాలికి ఉక్రోషంవచ్చింది—"నీ కిష్టం లేకపోతే ఎప్టి వాడికేంనష్టంలేదు." అంది విసురుగా.

నాగేస్రావు మళ్ళా నవ్వాడు. ఇంకో సిగరెట్టు వెలిగింగారు—"కూచో నించు న్నావేం?" అన్నాడు.

"ఊహూ ! మా అమ్మ తిడద్ది ఎల్తాను." అంది కదలకుండా.

"ఎళుగానిలే. కూచో. నువ్వు సినిమాలన్నీ చూస్తావా ?" అన్నాడు ఎంతో చనువుగా. అది చనువుకాదు. ఇంకా ఏవిటోలాగ అడిగినట్టువుంది సీతాలికి. నాగేస్రావులాగే చక్కగా మాట్లాడాలని—"సూసాను. మా బావకైతే మరీ ఇది. ఒక్కో సినిమా నాలుగేసిసార్లు సూస్తాడు." అంది కళ్ళు మెరిపిస్తూ.

నాగేస్రావు కొంచెంసేపు వూరుకుని అన్నాడు—"మీకు సరిగ్గా తెలవదు. మీది విలేజిగ్రామం. టౌనులోవోళ్ళంతా .... నాగేస్రావంటేనే పడిసస్తారు."

సీతాలు చాలా ఆశ్చర్యపోయింది — "ఎందుకలాగ పడిసావటం? ఎమ్జివోడే బాగా పేస్తాడే స్టంటు."

"అసలు వేషమంటే అది కాదు. మొకంలో చూపించాలి. కళ్ళల్లో చూపించాలి. అసలు నాగేస్రావు మొకమే ఏరు."

సీతాలికి సర్రున కోపంవచ్చింది — "ఏరేలే. ఏరుకాకపోతే ఇద్దరికీ ఒకటేమొహం వుంటదా?" అంది వెటకారంగా.


"అబ్బే! అదికాదు. అసలు నాగేస్రావు...."

"ఏంటే పిల్లా నువ్వొచ్చినావు?" అంటూ సుబ్బమ్మ పెరట్లోంచి పాకలోకొచ్చింది—"మీ అమ్మకేంటో వొంట్లో బాగోలేదంట" అని పలకరించింది.

"ఉప్పుడు బాగానేవుంది." అంది సీతాలు నాగేస్రావునిచూస్తూనే.

నాగేస్రావు గోడకి తగిలించివున్న చొక్కాతీసి తల సున్నగా దువ్వకుని కొంచెం చెరుపుకున్నాడు. ఇస్త్రీ బట్టల్లోంచి టెర్లిన్ చొక్కాతీసి వేసుకున్నాడు. అప్పుడు నాగేస్రావుని చూడటానికి సీతాలుకి రెండుకళ్ళూ చాలలేదు. "ఎంత బాగున్నాడు ! ఎంతందంగున్నాడు!" అనుకుంటూ మైమరచిచూస్తూ కూర్చుంది.

నాగేస్రావు చటుక్కున వెనక్కి తిరిగినవ్వుతూ నీ పేరేంటో చెప్పలేదేం ?" అన్నాడు.




దొరికిపోయిన దొంగలాగ సీతాలు సిగ్గుపడిపోయింది నాగేశ్వర్రావే మడిగాడో సరిగా విననేలేదు. ఇంకా కాస్సేపలాగ చూస్తూవుంటే.... తనువెళ్ళి నాగేస్రావు చేతుల్లో పడిపోతానేమోనని జంకు పుట్టింది "ఎల్లాలి. ఇంటికాడ పనుంది" అని కంగారు పడుతూ లేచి నుంచుంది.

"కూకోపిల్లా! ఎలుగాలే" అంది సుబ్బమ్మ. సీతాలు వినిపించుకోలేదు. గుమ్మంలో నించున్న నాగేస్రావుని తప్పుకోమన్నట్టు కొంచెం నవ్వుతూ చూసింది.

"నీ పేరేంటంటే చెప్పవేం" అన్నాడు నాగేస్రావు తప్పుకోకుండా. సీతాలు సిగ్గుపడుతూ — "సీతాలక్ష్మి, సీతాలంటారు మావోల్లంతా" అంది తల కొంచెం వొంచుకుంటూ

"రోజా గుడ్డలు నువ్వే తేరాదూ?"

"మా అయ్య తెస్తున్నాడుగా?"

"అవున్లే, పోనీ నువ్వు మాళ్ళా ఎప్పుడనా్నరా! పెట్లో ఇంకా శానా బొమ్మలున్నాయి. చూద్దుగాని" అన్నాడు నాగేస్రావు సీతాల్ని కళ్ళతోతింటూ.

"ఏమోబాబూ! మా అమ్మ తిడద్ది" అంటూ వోరకంటచూసి ...నాగేస్రావు కొంచెం తప్పుకోగానే గుమ్మంలోంచి బయటపడి....గజ్జెలగుర్రంలా....మువ్వ


## ఆయుర్వేదిక్ సెంటర్

బోస్ రోడ్ : : తెనాలి

విశిష్టమగు ఆయుర్వేదౌషధాలు, యింజెక్షనులు

సప్లయి చేయు సంస్థ

ప్రసిద్ధి చెందిన ప్రభాత్ ఆయుర్వేద యింజెక్షను (జమ్మూ కాశ్మీర్) లకు

సోల్ డిస్ట్రిబ్యూటర్సు

పూర్తి వివరములుగల కేటలాగు కోరినవారికి ఉచితముగ పంపబడును.

దీర్ఘ వ్యాధులకు ప్రత్యేక చికిత్సకై వ్రాయండి.

ఏపాం జేబులు గలగల్లాడించుకుంటూ పారిపోయింది సీతాలు.

"సావిత్రిల్లాగుంది" అనుకున్నాడు నాగేస్రరావు అటేచూస్తూ.

సీతాలింటి కెళ్ళేవరకి .... వాళ్ళమ్మ పొయ్యికింద కందికంప మంటపెడుతూ కూడొండుతోంది. వాళ్ళత్త దీపం బుడ్డి ముందు తలవిరబోసుకుని పేలు. దువ్వు కుంటోంది. బాబు వాకిట్లో కూచుని చుట్ట కాలుస్తున్నాడు.

సీతాలు రాగానే- "ఏంటే ఇంత లేసెం?" అంది వాళ్ళమ్మ.

"బాగుందిలే ఎల్లి రావాలా? దాని గుణం కుదరమట్టే ఆగుడలన్నా పట్టు కెళ్ళింది." అన్నాడు బాబు కూతుర్ని గారాబంగా చూస్తూ.

"బావయ్యింకా రాలేదా?" అంటూ అలసిపోయి నులకమంచం పట్టిమీద మొహంపెట్టి పడుకుంది సీతాలు.

"ఏంటే ఆడుగ్నేపకం వచ్చాడు సీతూ?" అంటూ ఉత్సాహంగా పేలు వేటాడుతూ సరసమాడింది సీతాలు మేనత్త.

మాటలోనే కొండయ్య పొలంనించి వచ్చాడు. చేతిలో తట్టా బుట్టా గోడ వార్న పారేసి.... పొంతకుండ పట్టుకు పోయి నీళ్ళుపోసుకుని వాళ్ళ పాకలో కెళ్ళి గిన్నెనిండా అన్నం పెట్టుకున్నాడు సీతాలు మంచంమీంచి లేచి పరిగెత్తింది

"కూడు తినేశావేంటే?"

"ఇంకాలేదు. ఎందుకేంటి? ముద్ద లెడతావా?"

"తింటే ఎందుకెట్టనూ?"

"ఆఁ పెట్టావులే. ఎంతతిన్నా నీ పొట్టకేసాల్దు."

"అలాగంటావనే పిలిశాను. మీ అత్తగారు రొయ్యలపులుసెట్టింది. పట్టు కెళ్తే" అంటూ మట్టిచిప్పలో పులుసు పోసి యిచ్చాడు

"అవునుగానీ బావయ్యా! నీకోమాట సెప్పాల."

"ఏంటది?"

"కడుపు మండిపోతుంది. ఆవక సెప్తాలే" అని సీతాలు పులుసు పట్టుకు పోయి వాళ్ళమ్మ వొండి వార్చిన అన్నం వేడివేడిగా తిని వాకిట్లోకొచ్చింది.

అప్పటికే ఇరుగుపొరుగు కుర్రవాళ్ళంతా ఎంకడి వాకిట్లో చేరారు. కొండయ్య చుట్టకాలుస్తోంటే సీతాలు దగ్గిరికెళ్ళి కూర్చుంది-"సందేల లాంద్రీకి ఎద్దలట్టుకెల్లన్రా! ఆడింటినిండా పొటోలే! అన్నీ సినిమావోల్ల బొమ్మలే. ఎమ్జీ రామారావంటే ఆడికిష్టం లేదంట ఏమ్జీ వోడి కసలు మొకవే లేదంట.' అంది చాడీలు చెప్పినట్టు.

"ఎవడన్నాడే?" అని ఉరిమి చూశాడు కొండయ్య.

"లాండ్రీ నాగేస్రరావేనా? అవును అతలాగే అంటాడు. నాకోకూడా అలాగే అన్నాడొకసారి." అన్నాడు రాముడు

కొండయ్యకి చాలాకోపం వచ్చింది- "ఏడిశాడు! ఎదవనాయాల. ఆడికేం తెల్సు ఎమ్జీ వోడియిది."

రావలసినవాళ్ళంతా వచ్చారు-" "ఏంరా? ఎవరూసుడి" అంటూ చుట్టూ మూగారు.

కొండయ్య వినిపించుకోలేదు" ఎయ్యిజన్మలెత్తితే మాత్రం ఎమ్జీ రామారావు మొకం నాగేస్రరావు కొస్తదా?" అని మండి పడ్డాడు సీతాలుమీద.

"నన్నంటావేంరా? మొగోడివైతే. ఎల్లి అణ్ణడుగు. ఎమ్జి రామారావు కసలు వేక్సనేరాదంట. అంది సీతాలు ఇప్పుడేం చేస్తావో చెయ్యమన్నట్టు. కొండయ్య ఉగ్రుడయ్యాడు-" ఏదీ?.... పద.... ఆకూత నాకాడకుయ్యమను. దవడ పల్లు రాలగొడతానోలేదో సూద్దుగాని. బస్సే టక్కులేస్తన్నాడు గావాల ఎం టి వోడి వుసారూ.... స్తంటూ నాగేస్రరావు కొస్తయ్యా? ఆడెంతసేపూ బోరుమని యాడవటానికి పనికొత్తాడు."

కొండయ్య మాటలు వినీవినగానే రంగడు సర్రున లేచాడు- "ఏంరా పేత్తలన్నావ్? డోసెక్కువయ్యిందేంటి? ఎం టి వోణ్ణి ఎనకేసుకొత్తేరా గానీ నాగేస్రరావు నాడిపోసుకుంటావెందుకూ? ఆడి కాలి గోరుకి పోల్తాడా నీ ఎం టి వోడు? నాగేస్రరావు .... కారెక్కినా దంటే నారాజా సీవఁదొర్లాగుంటాడు."

"ఎం టీ వోడు గుర్రమెక్కినాడంటే ఆడితాతలాగుంటాడు.

"లెల్లెహె! నీ ఎం టివోడి వూసు నాకాడ తీసెయ్! అసలు నాగేస్రరావు అందవేఁ ఏరు."

"ఏమ్జి వోడి సోకే ఏరు."

మస్తుగా తాగి పడుకున్న ఎంకడికి చిర్రెత్తుకొచ్చింది-" ఏంటెహె జులా






మొగోళ్లాలా! ఎప్పుడెళ్ళపోతే మీకేం దుకెహే! ఎవడన్నా డబ్బులిచ్చేకో కుండా సినేమాలు సూపిత్తాడాంట. బుద్ధి లేనేదవల్లాలా! తొంగోండెహే!" అని కేకలేశాడు.

కుర్రాళ్ళు కొంచెం ఒంకి కంఠాలు తగ్గించారు. కుర్రసన్నాసులేదో పూసులాడుకుంటుంటే అల్లకొలి నీకెందుకెహే! అని ఎంకడి పెళ్ళాం.... మొగుడిమీద అరిచింది, వాడు కిక్కురుమనకుండా పడుకున్నాడు.

కుర్రసన్నాసులకి హుషారెక్కువైంది. మళ్ళా కుమ్ములాడుకోవటం మొదలు పెట్టారు. తెర్నెల్లక్రితం రెండొందలు పట్టుకుని సినిమాల్లో చేరాలని మెడ్రాస్ పారిపోయిన వెంకటేశు.... అంతకుముందు కొన్ని వందలసార్లు కబుర్లు మళ్ళా కొత్త వుత్సాహంతో చెప్పుకొస్తున్నాడు.

"సినిమావోల్లందర్నీ నేను సూశేశా. మెడ్రాసులో ఆలంతా కార్లేసుకుని తెగ తిరుగుతారెహె! నాగేస్రావు మెడ్రాసులోలేడు. బొంబాయిలో వుంటున్నాడు. ఎంటీ రామారావింటికి ఎవలెల్లినా కుర్చీలో కూకోమని.... టియ్యిత్తాడు. నాగేస్రావు మా కటికోడు."

"అదుగో! నాగేస్రావూ పెత్తకు."

"మవేంటెహె! నా కళ్లారా సూశా నా మరేంటన్నావ్? ఒకమాటు నాగేస్రావు రోడ్డుమీద సించుంటే దణ్ణవెట్టాను దగ్గిరికెల్లి సూడనట్టు మొకం తిప్పేసుకున్నాడు పొగరుమోతు. ఏం టనుకున్నావో!"

"మరి నీ ఎంటి వోడో?"

"నావోడో.... [illegible] వదు. సెప్పానిమ. ఏంటి రామారావు రయ్యిన కార్లో దూసుకుపోతుంటే అడ్డక దణ్ణవెట్టాను.... ఒక్కసారి కారాపేసి.... నన్ను కేకేసి పెయ్యట్టుకుని.... కార్లో ఎక్కించుకుని...."

"ఎల్లెల్రా! కోతలోజలెల్లిపోయాయి." అని తారాజువ్వలా లేచినించున్నాడు రంగడు.

"ఆడు మెడ్రాసు సూసినోడు. ఆడి సెప్పేది ఇవేహే!" అన్నాడొకడు రంగడు చెయ్యిపట్టుకు లాగుతూ.

"ఏడిశాడు. ఈడే యేలూరుసూసి ఎనక్కొచ్చాడు. అబద్ధాలకోరెదవ."

"మాటలు తిన్నగారానీ; రొండాకి దలట్టుకురా? మెడ్రాసు బొంబాయీ అన్నీ తిప్పుతానోలేదో...." తనూ లేచి నించున్నాడు వెంకటేశు.


మిత్రులకు శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు

ప్రకాష్ పెయింట్సు & వార్నిష్ వర్క్సు

హైదరాబాదు

సింథటిక్ ఎనామిల్సు మరియు ఆయిల్ బౌండు డిస్టెంపర్సు యిండస్ట్రియల్ పెయింట్సు వగైరా తయారు చేయువారు.

స్టాకిస్టులు:

బొంబాయి కలరు కంపెనీ
విజయవాడ–1

శ్రీనివాసా పెయింట్సు స్టోర్సు
విజయవాడ–2

కాజ భాస్కరరావు
కైకా [illegible]

శ్రీనివాసా పెయింట్సు స్టోర్సు
గుడివాడ.

వెంకటేశ్వర షాప్పీ స్టోర్సు
గుంటూరు.

"అర్ధరాత్రయింది. ఇంకెళ్ళి తొంగోండ్రా! మళ్ళా పొద్దున్న లేగాల" అని కేకలేసింది రత్తమ్మ.

---

ఇక మాట్లాడకుండా ఎవరిళ్ళకి వాళ్ళు పోయారు.

సీతాలు వాళ్ళమ్మ పక్కనపడుకుంది. అమ్మా అయ్యా ... పెడుతోన్న సీతాలికి నిద్దర రాలేదు. అసలు నాగేశ్వరావు గొప్పోడా ... రామారావు గొప్పోడా! తేల్చుకోలేదు. అది తెలిపోతే ఆంధ్రా నాగేశ్వరావుగొప్పోడో కాంతయ్యబావ గొప్పోడో తేలిపోతది," అనుకుంది సీతాలు. తొలికోడి కూసే వరకూ సీతాలు ...నలు తేసల్లేదు. తెలతెలవారుతోంటే నిద్రకిపడింది.

* * *

"నువ్వు సావి తిరాగుంటావు. తెలుసా!" అన్నాడు చాలాసార్లు నాగేశ్వరావు సీతాలుతో ఆమాట విన్నప్పుడల్లా సీతాలెంత మురిసిపోతుందంటే" అప్పుడని .... అట్టే కావిలేసుకుని ముద్దెట్టుకుంటేనా...." అనుకుంటుంది.

అం... నాగేశ్వరావేం చెప్పినా సీతాలికి ఆశ్చర్యంగానే వుంటుంది. తన సందేహాన్ని సిగ్గుపడుతూ అడుగుతుంది "సినిమావోళ్ళయినా .... ఇంకెవరైనా .... మొగుడూ పెళ్ళాలు బతికే వుండగానే రెండో పెళ్ళాడొచ్చునా?" అంది నాగేశ్వరావు నవ్వి-" లవ్వాయితే తప్పులేదు." అన్నాడు.

"అసలు సినిమాలోళ్ళు ఒక్కసారే కదా గాఢంగా లవ్వాడుకుంటారు."

"అది సినిమాల్లో అందుకే దణ్ణు చ్చుకుంటారు.

"అయితే ఎన్నిసార్లయినా లవ్వాడొచ్చునా? నాగేశ్వరావు కొంచెం విసుక్కుని- నీకేం తెలవదేపిల్లా! పల్లెటూరు గొడ్డువి. లవ్వాడటం మనచేతుల్లోవుందా? దానికదే పుడతది. కొత్త మనిషిమీద లవ్వుపుట్టినప్పుడు పాత మనిషిమీద లవ్వుపోదా? దాని కెవరేం చేస్తారు?" అన్నాడు సీతాలుకి కొంచెం ఎబ్బెట్టుగానేవుంది. అయినా "నాగేశ్వరావు చెప్పాడు. అది నిజమేనేమో, అలాగే వుంటదేమో!"

"అయితే...." బెదురుతూ మొహం ఎత్తి నాగేశ్వరావు కళ్ళలోకి చూసింది." నువ్వయితే అల్లాగే చేస్తావా?"

---

మా ... దారులకు ... భిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు



నాగేశ్వర్రావు కొంటెగా చూశాడు. సీతాల్ని కావలించుకోబోయినంత దగ్గరికి వచ్చి—"

"నీలాంటి పెళ్ళాం వుంటే ఎందుకలా చేస్తాను? అన్నాడు. తృళ్ళిపడింది సీతాలు.

సిగ్గుపడిపోయింది సీతాలు. అంతవట్టుని లోకాల్లో తేలిపోయింది సీతాలు. నాగేశ్వర్రావు అమాంతం కావలించుకుని ముద్దుపెట్టుకున్నాడు. హడిలిపోయి సీతాలు బయటికి పరిగెత్తింది. తనివి తీరని నాగేశ్వర్రావు దిగులుగా పారిపోతోన్న సీతాల్ని చూస్తూ" పెళ్ళిచేసుకుంటే సిన్నె చేసుకోవాలి. లేకపోతే....ఛీ! పెళ్ళెందుకూ?" అనుకున్నాడు.

తర్వాత తర్వాత సీతాలు నాగేశ్వర్రావుకి చాలా చనువైంది. నాగేశ్వర్రావు చెప్పేకబుర్లు వినకపోతే .... అతని చూపుల్లో తారట్లాడకపోతే సీతాలికి మతీ మతిలో వుండదు.

నాగేశ్వర్రావు కెన్ని కబుర్లుతెలుసో లెక్కలేదు. ఎంటివోడు ఐద్రాబాదులో పెద్దమిల్లు కట్టాడట. నాగేశ్వర్రావు సిన్నప్పుడు గొడ్లని మేపేవోడంట" అంటూ ఎప్పటికప్పుడు తను విన్నకబుర్లు-గచ్చకాయలాడే చెలికత్తెలతో చెప్పి మురుస్తుంది సీతాలు.

ఇప్పుడు సీతాలుకి "ఎంటివోడి కన్నా.

"నాగేశ్వర్రావే" నచ్చుతున్నాడు.

నాగేశ్వర్రావు నచ్చుతోంటే....లాంద్రీ నాగేశ్వర్రావుమీద అభిమానం ఎక్కువౌతోంది.

నాగేశ్వర్రావు పెట్లో నాలుగైదు బొమ్మల పుస్తకాలున్నాయి. తెల్లబోతూ అవన్నీచూసింది సీతాలు. దొరలూ. దొరసానులూ. సముద్రపొడ్డునా. పూలతోటల్లోనూ నగ్నంగా ఏకాంతంగా.... మహదానందంగా విహరించే దృశ్యాలవి.

"ఈళ్ళంతా తెల్లోళ్ళు. ప్రేమించుకునోళ్ళు. అన్నాడు నాగేశ్వర్రావు.

సీతాలు సిగ్గుపడిపోతూ – "ఏంటో బాబూ! మా సంతే వాళ్ళు [illegible] తంది." అని చిరాకుపడింది.

నాగేశ్వర్రావు కొంటెచూపులు చూస్తూ నవ్వాడు. సీతాలికి కోపంకూడా వచ్చింది.

నాగేశ్వర్రావు ఆదివారం.... ఆదివారం.... మధ్యాహ్నం వించి లాంద్రీకష్టేపి [illegible] పెళ్ళికెళ్ళేసుకున్నప్పుడు [illegible] మాటికి వెళ్తుంటారు.

"నువ్వొ బాగాదంటే సీతా! పెళ్ళికెళ్ళకాలకాలం కొట్టి తీసుకుపోతాను." అన్నాడొకసారి. కిలకిల్లాడింది సీతాలు" మంచోడివే. సినేమాల్లో లాగానా?"


Telegram: 'SAFETY'

Phone { Office 24996 / Resi 30183 / Factory 32396


# The General Engineering Company

Manufacturers of "GEECO" MOTORS & PUMPS

Branch : 12/15-7, Nehru Road, Tarapet, VIJAYAWADA

24, Linghi Chetty Street, MADRAS-1.

Mettupalayam Road : COIMBATORE-11




తెలివిగల ఖర్చు అంటే ఖర్చుకు తగ్గ సత్ఫలితాన్ని పొందడమే.

సత్ఫలితమంటే ఎటువంటి ఇబ్బందులూ కలుగజేయని గ్యారంటీ సరుకు కొనడం....గ్యారంటీ సరుకు అంటే "జీకో" వారి సరుకే సరుకు....

త్రీఫేస్ మోటారులు :
(ఒక హార్సు పవరునుంచి 20 హార్సుపవరు వరకూ అన్నిరకములకూ)
సింగిల్ ఫేస్ మోటారులు:
(1/4హార్సు పవరునుంచి 2 హార్సుపవరు వరకూ న్నూ)
సెంట్రి ఫ్యుగల్ పంపు (ఒక అంగుళంనుంచి ఆరంగుళాలవరకూ)
సెంట్రిపెటల్ పంపు (ఒక అంగుళంనుంచి $1\frac{1}{2}$ అంగుళాల వరకూ వివిధ దశల్లోనూ) దొరుకుతాయి

మేన్యు ఫాక్చరర్సు— పూర్తి వివరాలకు

## ది జనరల్ ఇంజనీరింగ్ కంపెని

మెట్టుపాలయం రోడ్ కోయంబత్తూరు - 11 వ్రాయండి...
లేదా మా బ్రాంచీలు —
12/15/7 నెహ్రూరోడ్డు తారపేట విజయవాడ-1
24 లింగిచెట్టివీధి మద్రాసు-1 చిరునామాలకు వ్రాయండి.

★ ఈ విషయం జ్ఞాపకముంచుకోండి.
మా సంస్థ మద్రాసు, కేరళ, ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలచే అనుమతించబడింది.

అంది కుతూహలంగా.

నాగేస్రావేం మాట్లాడినా సీతాలి కెంతో ముచ్చటగా వుంటుంది.– "అస లాడి యిదే ఏరు. ఆడు నడిస్తే అందం. నవ్వితే అందం. ఊసాడితే అందం. ఊరుకుంటే అందం. సిగరెట్టు కాలిస్తే అందం. సయికిలెక్కితే అందం అసలా డేంచేసినా అందవే." అనుకుంటూ నాగేస్రావు అడుగడుగులోనూ అందాలు చూస్తుంది సీతాలు. సీతాలు కళ్ళల్లో మెరుపులూ.... మెత్తదనాలూ చూపే నాగేస్రావు....చీకటిచాట్న సీతాల్ని కావలించుకుని ముద్దుపెట్టుకున్నాడు....చాలా సార్లు.

"ఛీ....ఏం పనేంటి? ఇలాగయితే నేను నీకాడికి రానంతే." అని బెదిరిస్తుంది సీతాలు. నాగేస్రావు దీనంగా చూస్తూ–"కోపం తెచ్చుకోకే సీతా! నేను దుర్మార్గుణ్ణంటే? నీ కన్యాయంచెయ్యను. ఇంతకన్నా నా కేవద్రుష్టంవుందే ?.... నువ్వు నీ మొగుడిసొమ్మేగదా ?" అని దిగులుగా మొహం దించుకుంటాడు.

సీతాలు గుండెలు కరిగిపోతాయి. ఏడుపొచ్చినట్టు వుంటుంది. కళ్ళు చెమ్మగిలతాయి–

"నాగేస్రావూ! అలా అనకరా!.... నా ప్రేణాలన్నీ నియ్యేన్రా! .... నా అందవూ....చందవూ .... నాకాళ్ళూ, చేతులూ....అన్నీ నియ్యేన్రా! నువ్వలా దిక్కుమొహం పెడితే సూడలేన్రా!" అని చెప్పేసి .... ఓదార్చాలని మనసు తహతహ లాడుతుంది. మాట పెగలదు. సీతాలుకూడా కళ్ళనీళ్ళు పెట్టుకుంటుంది.

ఒకనాడు మనసు చిక్కబట్టుకోలేక, నాగేస్రావు దిగులుగా చూస్తోంటే భరించలేక సీతాలు .... అంతా చెప్పేసింది సిగ్గుపడుతూనే. "రోజూ నువ్వే నా కలల్లో కొస్తున్నావు." అంది. నాగేస్రావు సంభ్రమంగా చూశాడు– "నిజంగా నేంటీ? ఏం కలలు కొశావు?" అన్నాడు ఆతృతగా.

"మనం సయికిలెక్కి పోతున్నట్టూ, నేను నిన్ను కావిలేసుకున్నట్టూ" అని సిగ్గుపడిపోయింది.

నాగేస్రావు హుషారుగా నవ్వాడు– "అదేనే లవ్వంటే. సినిమాల్లోది ఇంకేంటనుకున్నావు? నేనూ నిన్నే లవ్వు చేశానే. కానీ....మరి....కొండయ్యో!"

"ఛీ! ఆడి మొకవంటేనే నాకురోత. సత్తెప్పెమాణికంగా నిన్నే లవ్వాడి నాను గాడంగా లవ్వాడినాను." అని ధైర్యంగా ప్రియుణ్ని కావలించుకుంది సీతాలు. నాగేస్రావు తన్మయత్వంతోనే తెల్లబోయాడు.

"నీ వొయికరి పసికడతానేవున్నాను. ఆ మాటా ఈమాటా సెవునబడతానే వున్నాయి. ఇదంటే నువ్వేసేస్తున్న నిరవాకం?" అన్నాడు కొండయ్య మండి పడుతూ.

సీతాలు తృణీకారంతో చూసింది. అంతా విన్న పెద్దవాళ్ళుకూడా సీతాల్ని ఒక్కుమ్మడిగా దుయ్యబట్టారు.

సీతాలు తొణకలేదు. బెణకలేదు. ధైర్యంగా చెప్పింది – నాగేస్రావంటే నాకిస్టం"

"మరి బావయ్య మాటో ?"

తెల్లబోయి చూస్తున్నాడు కొండయ్య.

"అణ్ని నేను పేసుకోను."

మా కాతాదారులకు శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు



"ఏంటే పే త్తన్నావ్?" అంటూ లేచాడు సీతాలుబాబు. కొండయ్య కునలుకొట్టాడు.

"దాన్ని బెదరగొట్టకండి మీరిద్దరూ. దానికేగ్నేనం వస్తుంది. కుర్రసన్నాసి." అని సీతాలుతల్లీ మేనత్తా కుర్రసన్నాసికి నచ్చచెప్పాలని ప్రయత్నించారు- "నీ కిలాంటిబుద్ధులెందుకొచ్చినయే పిచ్చిముండా! కష్టసుఖాలన్నీ ఇశారించుకున్నావా? .... వాలుగెకరాల పొలం దున్నపోతులా చాకిరీసేసే మొగుడు .... కాలుమీద కాలేసుక్కూకుంటావు. సిన్నప్పట్నించీ అనుకున్న సమ్మంధం. అందరం చచ్చేదాకా వొక్కాడపడుంటాం. ఆ బస్తీ టక్కుటమారోణ్ని కట్టుకుంటే ఏం తింటావే? రెక్కాడితేగానీ డొక్కాడదు. కొంపన్నాలేదు. సాకిరేవూ సెయ్యడు. ఆ పిరీ తోవుంకుంటే సరిపోద్దంటే?" అని బోధించారు.

సీతాలుకేవీ తలకెక్కలేదు——"నాకు తబ్బితో పనేదు. పాపిష్టిదబ్బా సెత్తకండి. నాగేస్రావెంతో అందవైనోడు. తెలివైనోడు. ఆడు మహరాజులాగ సూసుకుంటాడు నన్ను. ఆణ్నితప్ప వర పురుషుణ్ని కన్నెత్తిసూడను." అని ఘోరంగా శబధంపట్టింది.

అప్పటికి చాలించుకుని .... తర్వాత చాలాసార్లు రత్తమ్మకూతురికి బ్రతిమాలి బుజ్జగించి నచ్చచెప్పటోయింది- "ఎర్రిలో పడిపోతున్నావే కూతురా! కొండయ్యను కావని పెళ్ళాడితే రాణీభోగం జరుగుదే నీకూ. ఆ బస్తీ పోకులోడు....నిన్నేదో మాయచేసి మనసిరిసేశాడే .... ఆడి తిమ్మరా!" అని తిట్లకి లంకించుకుంది.

సీతాలికి చాలా కోపంవచ్చింది - "తన్నంటే అనుగానీ .... నా బర్తనేవీ అనొద్దు." అంది తెౌద్రంగా.

"నీ మనసు మారదంటే?" అని తల్లి ఓదార్చింది.

"నువ్వు సినేమాలు సూడవు. నీకు అవ్వంటే ఏంటి తెలుస్తుంది?.... ఎన్నో తేగాలు సెయ్యాలి, బాధలు పడాలి. నేను మిమ్మలందర్నీ వదిలెయ్యగల్ను నాగేస్రావుకోసం." అంది.

భూత వైద్యుణ్ని పిలిపించి, బలవంతంగా సీతాలు చేతికి తాళ్ళు కట్టించారు. సీతాలుతల్లో నాలుగెంటుకలుతీసి సీసాలో కుక్కించారు. సీతాలు జోలికొస్తే మర్యాద చిక్కదని నాగేస్రావుకి కబురంపించారు. కొండయ్యకీ సీతాలికీ పెళ్ళి ముహూర్తం కూడా పెట్టించారు.

ఆ రోజునే సీతాలు తెగేసి చెప్పేసింది- నాగేస్రావుని పెళ్ళాడకపోతే చాకిరేవు చెర్లోపడి చస్తానని. ఎవ్వరూ వినిపించుకోలేదు. రోజంతా తిండి తినకుండా పడుకుంది. ఎవ్వరూ బ్రతిమాలలేదు. బాగా చీకటిపడ్డాక లేచి అందరి ముందుకూవచ్చి—

నాకూ మీకూ ఇదేసూపు...." అని అందరూ తెల్లబోతోంటే గాలివూపులా బయటికి పరిగెత్తింది. కొండయ్య వెనకాల పరిగెత్తి పదిబారల్లో సీతాల్ని పట్టుకుని.... బలవంతాన ఇంట్లోకి లాక్కొచ్చాడు.

కొండయ్యకే "సీ" అనిపించింది.

జీవితం మీద విరక్తి వచ్చింది- "మావయ్యా దానిష్టవైనట్టే సెయ్యి. అది సుకంగావుంటే నాకుసాలు" అనేశాడు.

అందరూ కలిసి ఏడ్చారు.

* * *

సీతాలికీ నాగేస్రావుకీ పెళ్ళై నెల దాటింది. ఆ నెల్లాళ్ళూ, నాగేస్రావు .... అత్తవారింటిదగ్గిరే మసుగుడుస్తూవున్నాడు "బోడెమ్మ ఓటేల్లోపలారాలన్నీ ఆడే తింటున్నాడు. టియ్యంతా ఆడే తాగుతున్నాడు. సున్నుండలూ .... పాకుండలూ.... పుంజీలకొద్దీ మింగుతున్నాడు చూశారా? ఆడూ.... అదీ....నేలానింగి తెలవనంత తవంకంతో మిడిసి పడతున్నారు. ఒకటే ఇకయికలూ పకపకలూ అని కొండయ్య తల్లి చాలామందిదగ్గిర కళ్ళనీళ్ళెట్టుకుంది.




"నీకొడుక్కేం లోటే? అది కాలదన్నుకుపోయిందిగానీ కోటిమంది పిల్లలు దొరుకుతారు." అని ఓదార్చారు విన్నవాళ్ళంతా.

సీతాలు పెళ్ళైపోయిం తర్వాత.... కొండయ్యకోసం ....ఊళ్ళోవాళ్ళూ పైవూళ్ళవాళ్ళూ ఎగబడ్డారు.

"కొండయ్య నాకు పెళ్ళొద్దు." అన్నాడు.

పెళ్ళిచేసుకోకుండా జీవితమంతా వుంది, చచ్చిపోతానన్నాడు. సీతాలు సుఖమే తనసుఖమన్నాడు. మళ్ళా అందరూ కలిసి ఏడ్చారు.

నెలాఖర్న సీతాల్ని అత్తవారింటికి పంపించారు. అక్కడో వారంరోజులుండి పుట్టింటి కొచ్చింది. మళ్ళా మూడో నెలలో నాగేస్రావు భార్యని తీసుకుపోయాడు.

* * *

సీతాలికి నాగేస్రావుతో అన్నిసరదాలూ తీరాయిగానీ, మొగుడి వెనకాల కూర్చుని సైకిల్‌మీద సినిమాకి వెళ్ళటం

పడనే లేదు. నాగేశ్వరరావు ఆదివారం ఆదివారం వెళ్తానే వున్నాడు- "నన్నూ తీసికెళ్లా వన్నావుగా?" అని సీతాలు చాలాసార్లు మారాం చేసింది. నాగేశ్వరరావు విసుక్కుని- "ఏంటెహె పిచ్చి లంజా! అప్పుడేదో ఆసికానికన్నాను. ఆడదానివి. సైకిలెలా ఎక్కుతావు?" అన్నాడు. సీతాలికి కొంచెం కష్టంవేసింది ఉత్సాహం చచ్చిపోయింది. సినిమాల్లో తప్ప ఆడవాళ్ళు సైకిలెక్కటం సీతాలు కూడా ఎప్పుడూ చూడలేదు— "ఏం సినేమాల్లోలాగ వుండేయేం?" అనుకుంది. మొగుడికో అనేధైర్యం లేక ఊరుకుంది.

సీతాలికి ఇంకో కోరికకూడా తీరలేదు. "తెల్లోళ్ళు కావిడేసుకుని తీయించుకున్న ఫోటోలాంటిది." మొగుడితో తీయించుకుని ఊళ్ళో అందరికీ చూపించాలని సీతాలికి పెళ్ళికి ముందునించే కోరికగావుంది. ఫోటో మాటెత్తితే నాగేశ్వరావొప్పుకోలేదు సరికదా కసిరేశాడు.

"ఫోటో తీసేవోడిముందు సిగ్గూ లజ్జా లేకుండా కావలించుకోమంటావేంటే? తెల్లోళ్ళుకంటే తప్పులేదు." అన్నాడు.

సీతాలికి ఉక్రోశం వచ్చింది. "ఆళ్ళకి లేనితప్పు మనకెందుకు? ఈ ప్రపంచంలో మనుసులంతా వొక్కలాగే బతకాలని నువ్వొకసారి నాతో చెప్పలేదా?" అని తర్కానికి దిగింది.

"అదీ ఇదీ వొకటికాదే!" అన్నాడు

"ఎందుక్కాదు?" అంది ఏడుపు మొహం పెట్టి దానిగోల పళ్ళేక.... ఒకసారి తాడేపల్లిగూడెం తీసుకుపోయి.... పెళ్ళాం భుజంమీద చెయ్యేసి ఫోటో తీయించుకున్నాడు. అది సీతాలికి నచ్చనే లేదు. "బ సీసోడికూడా సరసం తెలవదు." అని విసుక్కుంది.

ఆర్నెల్లనించీ సీతాలు మొగుడిదగ్గరే వుంటోంది. మునపటి హుషారు.... కేరింతలూ.... కొంటెచూపులూ ఇద్దరికీ బాగా తగ్గిపోయాయి. లాంద్రీగుడ్డలు వుతకటం సీతాలు పుట్టింటివాళ్ళు పెళ్ళయిన నెల్లాళ్ళకే మానేశారు. చాకలెంకడికి ఏవో తగవు తెగులు పట్టుకుంది. కొండయ్య వ్యవసాయపనుల్లో చాకిరేవులు తగ్గించుకున్నాడు.- లాంద్రీబట్టలు పెళ్ళాన్నే వుతకమన్నాడు నాగేశ్వరరావు.

సీతాలు తెల్లబోయింది- "నేనా సాకిరేవు సెయ్యనా?" అంది.

"ఏం? నువ్వేం దొరసానమ్మననుకుంటున్నావా?" అన్నాడు నాగేశ్వరరావు.

"నాకాపని తెలవదు. మీ అమ్మని పొమ్మను. నేనింటికాడుండి కూడొండుతా" అంది నాగేశ్వరరావుకి కోపం వచ్చింది- "సాకలోడికి పుట్టలేదంటే? పనిచేసుకోకపోతే ఎలా గడు సదనుకున్నావు? ముసిలిముండ సాకిరేవుచేస్తే.... నువ్వు సినిమా బొమ్మలాగ సింగారించుకుని కూర్చుంటావా?" అని కేకలేశాడు.

సీతాలికి భయంవేసి ఏడ్చింది. వెక్కి వెక్కి ఏడుస్తూనే మూటపట్టుకుని సాకిరేవుకెళ్ళింది.


సీతాలు సంగతులన్నీ తెలపివా


Phones : Office : 25018
Residence : 26134

MI

**MEENAKSHI INDUSTRIES**

Manufacturers of:
"MI" CENTRIFUGAL PUMPS & MOTORS
1, Aerodrome Road, COIMBATORE-5
SINGANALLUR P. O.



ఇదిగోనయ్యో సుబ్బయ్యా బావా....
చేతులుకాలాక తర్వాత ఆకులు పట్టుకు లాభమేందయ్యా....
నేను అదునుకు నీళ్ళు పెట్టాను.... నా పొలం దిట్టంగా పండింది....
అదునుకు పొలానికి నీళ్ళు పెట్టాలంటే నమ్మకంగా పనిచేసేవి
"మీనాక్షి మోటారు" పంపులేనయ్యా
ఏంది ? ఎక్కడ దొరుకుతాయంటావా....
మీనాక్షి ఇండస్ట్రీసు
సేల్సుబ్రాంచి : 5-1-526 హిల్‌స్ట్రీటు, గంజిమాన్షన్ - రాణిగంజ్ సికింద్రాబాదు లోగానీ.
లేకపోతే
మీనాక్షి ఇండస్ట్రీసు (సేల్సుబ్రాంచి)
22/228 ప్రకాశంరోడ్డు విజయవాడ-2 లోగానీ దొరుకుతాయి....
వెంటనే వెళ్ళి సంప్రదించు
ఇంకా వివరాలు కావాలంటే : మీనాక్షి ఇండస్ట్రీస్
కోయంబత్తూరు : 5 కు వ్రాయండి.

పుట్టింటివాళ్ళు తొంగిచూడలేదు. అర్నెల్లయినా గుమ్మంలోకి రమ్మని పిలవలేదు.

"అళ్ళు పిలవకుండా నువ్వెళ్తేనే వొప్పుకోను." అన్నాడు నాగేస్రరావు.

"దానికిష్టమైన మొగుడికాడ.... అవ్వాదిన మొగుడికాడ.... సుకంగా వుందికా? దానివూసు మాకెందుకూ?" అంటుంది సీతాలు తల్లి.

"అత్తోరు వూళ్ళోనేవుంటే.... కాలికీ పేలికీ అడవాస్తారని.... నేను కున్నాంగానీ లేకపోతే ఈ తగూలమారి సమ్మంధం మాకేలమ్మా?" అని అందరి ముందూ రాగాలుతీస్తుంది నాగేస్రరావు తల్లి.

అందరికబుర్లూ వింటోంటే సీతాలికి కంపరం పుట్టింది. అర్నెల్లనించే చాకితో ప్రాణం విసిగిపోతోంది– ఇప్పుడు తన మొగుడుకూడా అందర్లాగే కనపడు తున్నాడు. నాగేస్రరావు సిగరెట్లు కాలు స్తోంటే సీతాలికి వొళ్ళు మండుతోంది–" ఎందుకలా తగలేస్తావు డబ్బులు?" అంటుంది.

"ఏం? నీబాబుసొమ్మా?" అంటాడు.

"నా బాబు వూసెందుకూ?" అంటుంది.

"నాడబ్బులు నేను కర్చుచేసుకుంటే నీకా నీలుగుడెందుకూ?" అంటాడు.

ఒక్కోసారి ఇద్దరూ కుమ్ములాడు కుంటారు.


చివరికి నాగేస్రరావు చెయ్యిచేసుకుంటాడు.

సీతాలు కుళ్ళికుళ్ళి ఏడుస్తుంది.

ఎంతో అవసరమైతేతప్ప మొగుడితో మాట్లాడ్డం సీతాలికిష్టం వుండదు. నాగేస్రరావు ఆదివారం సినిమాకెళ్ళటం సీతాలికి బొత్తిగా ఇష్టంలేదు. వెళ్తే తనూ తీసికెళ్ళమంది. తీసికెళ్ళనన్నాడు. పోట్లాడి తన్నులుతింది – "నావయ్యా నేమా ఎన్ని సినేమాలకెళ్ళావో!" అని తల్చుకు తల్చుకుఏడ్చింది.

"ఏంటే సీతా అంత సిక్కిపోతున్నావు?" అని చాకిరేవులో గవ్వలకాయల నేవం పలకరిస్తే.... సీతాలు వలవలా ఏడ్చేసింది–ఏడుస్తూ .... ఏడుస్తూ, చెప్పేసింది – "నాలుగునెల్ల పొద్దయ్యె ముఖం ఎరగనంటే నమ్ము. వొంటి పోకు లేదు. బుర్రపోకులేదు. సినిమా లసలే లేవు. కొంపలో ముసలిముండ పోరా కటి. మా వోళ్ళొదిలేశారని దెప్పి పొడవకపోతే దానికి నిద్దరేపట్టదు. ఇంక ఆడివూసా?....మాటాడితే కయ్యిన కరవొస్తాడు. ఆడి పదులేంటో,ఆడి,సినేమాలేంటో ఆడిలాంటోడవుతాడని నాకు


## ప్రతాప్ కందసారి షుగర్ మిల్ - పెనములు




ఈ పెనములు మాచే వేడికి విలబడు నటువంటి స్వభావము, తగిన బలము గల లీడుతో చేయబడినవి. ఇందు బొగ్గు 3 శాతము నుండి 3. 2 శాతము వరకున్నూ, సిలికాన్ 3. 5 శాతము నుండి 4 శాతము వరకూ వుండేలా చేయుటవలన ఈ పెనములు మన్నిక మామూలు లీడుతో చేసిన పెనముల కంటె రెట్టింపు కాలము పనిచేయును. మావద్ద 54అంగుళములు, 42 అంగుళములు, 36 అంగుళములు, 30 అంగుళముల వ్యాసములుగల మందములు, తోటలు ప్రక్క చూపబడిన బొమ్మలోవలె అన్నిటికి ఒకే విధముగా మందుము.

# – ప్రతాప్ ఇండస్ట్రీస్ –

షో రూము : ఫోన్ : 4324 ఇంజనీర్సు అండ్ కంట్రాక్టర్సు

బాలకృష్ణ మార్కెట్టు,
బాబూరాజేంద్రప్రసాద్ రోడ్డు,
విజయవాడ-1

గ్రామ్స్ : "ఫౌండ్రి"

వర్క్సు అండ్ ఆఫీసు :
ఎ వి కే పా డు
విజయవాడ-5
ఫోన్ : 84-34 (రామవరప్పాడు)

తెలియదేసత్తి!" అని చెప్పి బావురుమంది.

"సేతులారా సీగొయ్యి నువ్వే తవ్వుకున్నావు." అందామనుకుని సత్తి జాలిపడి పూరుకుంది.


"మీ అమ్మకూడా నీకోసం బెంగెట్టుకుంది. మీ అయ్య మంచం దిగటంలేదు. ఒక్కసారొచ్చి ఆళ్ళని సూడరాదూ? ఆళ్ళ కోపాలూపోతాయి. ఏడిస్తే లాబమేంటి? ఊరుకో సీతాలూ!" అని ఓదార్చింది. సీతాలు ఏడ్చి ఏడ్చి ఇంటికిపోయింది. ఆ రోజంతా సీతాలు మనసు తల్లిచుట్టూ తండ్రిచుట్టూ తిరిగింది. రహస్యంగా వెళ్దామా అనుకుంది. మళ్ళా జడిసింది.

ఊళ్ళోకెవరో బట్టలమ్ము దెచ్చినాడు- "నాకోకోక కొంటావా ?" అని అడిగింది సీతాలు మొగుణ్ణి.

"డబ్బుల్లేవే! .... అరువిస్తాడేంటో కనుక్కో." అన్నాడు నాగేస్రావు.

సీతాలు అడిగివచ్చింది-"ఇవ్వడంట. ఎక్కడన్నా అప్పుచ్చుకోరాదా ?"

"అప్పుచేసి పప్పుకూడనీ. ఉప్పుడా కోక కొనుక్కోపోతేయేం ? నీ బాబు ఊళ్ళోనే వున్నాడుగా ? కొంటాడేమో



అడుగు." అన్నాడు నాగేస్రావు వెటకారంగా.

సీతాలు కుక్రోషంవచ్చింది. ఏడుపు మొహం పెట్టింది. "నిన్ను కట్టుకున్నాక నావోళ్ళంతా దూరమయ్యారు." అంది.

"ఏం అయితే? నీకేంలోటొచ్చిందీ?" అన్నాడు.

"నా బతుక్కింక వొకటేలోటు." అని నిట్టూర్చింది.

"ఏడిశావులే." అన్నాడు.

"ఏడుస్తానేవున్నా." అంది ఏడుస్తూ.

ఆ ఏడుపు సీతాలుమనసుని చెదలు పట్టినట్టు తినేసింది. కుమ్మరి పురుగులాగ దొలిచేసింది. మొగుడంటే దడ పట్టుకుంది-"లవ్వాడి పెళ్ళిచేసుకున్నా, బతుకిలాగుందేంటి ? సినేమాల్లోలాగ లేనేలేదు. లవ్వంటే తెలవనోళ్ళే సుకంగావున్నారు. వాదే అడ్డాన్నం అయింది." అని కుళ్ళి కుళ్ళి ఏడ్చింది మొగుడు చూడకుండా.

ఆ సాయంత్రం చాకిరేవు గుడ్డలు ఇంటిదగ్గిర పడేసి చీకటి చీకటి పడుతుంటే మళ్ళా చాకిరేవులోకి బయల్దేరింది.

కలు పాకలోంచి బయటికొచ్చి, ఊళ్ళోకివెళ్తూ చాకిరేవు చెరువొడ్డున గానుగుచెట్టుకింద ముడుచుక్కూర్చున్న వల్లకోక మనిషిని చూశాడు కొండయ్య.

"ఎవరా మడిసి?" అన్నాడు సంభ్రముగా.

"బావయ్యా!" అని బావురుమంది సీతాలు.

"ఏంటే ఈ సీకట్లో." అని మరీ దగ్గిరికెళ్ళాడు. కొండయ్య మొహం చూస్తుంటే సీతాలుకడుపు తరుక్కుపోయింది. చాలా దీనంగా కనపడ్డాడు. కోపం పెట్టుకుని గిరుక్కున తిరిగి వెళ్ళిపోలేదు. అభిమానంగా పలకరించాడు. సీతాలికి దుఃఖమాగలేదు—"నీ కన్నేయం సేశాన్రా! నా జిమ్మడా! పోయేకాలం బుద్దుట్టిందిరా! నీవుసురే నా కొట్టిందిరా!" అని మళ్ళీ ఏడ్చింది. కొండయ్య నిషాలో తూలుతూ ఏడుస్తోన్న సీతాల్ని వొడిసి పట్టుకున్నాడు. "యాడవకే సితా! నీ కేషయ్యిందే? నీ పేణానికి నా పేణం అడ్డు. ఆదేషన్నాడా? సరికేస్తానెదవని." అని సముదాయించాడు.

"బావయ్యా! నే నాడికాడుండలేన్రా! సెర్లొ బడి సత్తాన్రా!" అని వెక్కిళ్ళెట్టింది సీతాలు.

"షెష్! అదేంమాట? లవ్వాడినావు. ఆదే నీకుసినేమా నాగేస్రావు." అని సరసమాడాడు కొండయ్య.

సీతాలు మళ్ళా ఏడ్చింది. ఏడుస్తూ- "నీకు తెలవదా ? వాణ్ణిటేపోదే యిద్దంరా!" అంది. కొండయ్య విని వింటుకోలేదు, "లెగు లెగే! పోదాం, పురుగో పుట్రో" అంటూ సీతాలు జబ్బ పట్టుకున్నాడు! అమాంతంగా కొండయ్యని కావిలించుకుంది సీతాలు— "సేనూ మ వింట కొచ్చేస్తాన్రా! నీకాడే వుంటాన్రా! ఆడంటే రోతపుట్టేసిందిరా! బావయ్యా! నన్నూ తీసుకుపోరా!" అని కొండయ్యచేతుల్లో వొదిగింది.

కొండయ్య తెల్లబోయాడు. అంతా మత్తు మత్తుగావుంది. నమ్మలేనట్టూ

పాఠం

అమెరికనులు చదువు మీద కంటె మద్యం మీద ఎక్కువ ఖర్చు పెడతారని అనుకొనే వ్రిటిలకు మద్యపాన సమయంలో నేర్చుకొనే పాఠాల సంగతి తెలియదు.

— ఎక్రానోలన్.

జరుగుతున్నట్టువుంది. తవ మరదల్ని తాకున్న నాగేస్రావుమీద కొండ య్యకే నాటివించో వల్లమాలినంత కసిగావుంది. సీతాలు అలాగ కాళ్ళూ సేతులూ చుట్టేసి కళ్ళలోకిచూస్తోంటే –

"నా వొళ్ళంతా తేలిపోతంది సీతా! గుండెక్కడికో ఎగిరిపోయిందే! నాకేంటో మతిపోతందే!" అని సీతాల్ని గట్టిగా కావలించుకున్నాడు. "నిజంగా వస్తావేంటే?" అన్నాడు వెర్రిచూపులు చూస్తూ.

"నీమీదొట్టు. అమ్మతోడు సత్తెప్పె మాణకం" అంది సీతాలు ఆనందంగా.

"ఏడవమను ఎదవని. ఉప్పుడేం సేస్తాడో" అంటూ వుత్సాహంగా సీతాల్ని ముద్దులెట్టుకున్నాడు కొండయ్య.

అంతకన్న హుషారుగా సీతాలు కొండయ్య చెంపలన్నీ కరిచి.... పెన వేసుకుంది.

చీకటి చిక్కబడింది.

చాకిరేవు చెరువులోకి చుక్కలన్నీ స్నానానికొచ్చాయి. చెట్టుమీద పిట్టలు సద్దవిగి గూళ్ళల్లో వొదిగాయి. రయ్యిన వీచేగాలి.... గానుగుచెట్టు ఆకులు రాల గొడుతోంది. కల్లుపాకదగ్గర....గోల.... తిట్లూ....లల్లాయి పదాలూ....విశ్శబ్దం నిండా జొరబడుతున్నాయి.

ఊపిరందని అగాధంలోపడి కొట్టు కుని కొట్టుకుని వొడ్డెక్కినట్టుంది సీతా లికి. సింహాచలంమీదనించి కిందపడి దుమ్ములో దొర్లి దొర్లి ....మళ్ళా సింహా సనం ఎక్కినట్టుంది కొండయ్యకి.

కీచురాళ్ళ ఈలల మధ్య....నక్కల కూతలమధ్య.... గడ్డిలోపాకే పురుగుల మధ్య... దెయ్యాల భయాలమధ్య.... ముదిరిన చీకట్లో — వాళ్ళిద్దరూ .... శాశ్వతంగాఒకటై పోయామనుకున్నారు.

* * *

సీతాలు వాకిట్లో కూర్చుని పొరుగింటి పిల్లలతో గచ్చకాయ లాడుతోంది.

నాగేస్రావు మందిపడుతూ వచ్చాడు సీతాలు హడిలిపోయి చుట్టింట్లోకి పరి గెత్తింది. రత్తమ్మ అల్లుణ్ణిచూసి పీటవేసి– కూకో" అంది.

"దాన్నిలా రమ్మను. ఎళ్ళాలి" అన్నాడు.

సీతాలు విసురుగా తలుపులేసుకుంది "నేన్రాను. నీకూ నాకూ ఇంక సంబం దంలేదు." అని ధైర్యంగా అరిచింది.

"ఏం అత్తా? అంతేనా" అన్నాడు నాగేస్రావు రత్తమ్మనికొరకొరచూస్తూ.

"నన్నేం సెయ్యమంటావు నాయనా? నేను సెప్తే ఇంటదా? నిన్నే సేసుకుం టానంటే సెయ్యలేదా? ఉప్పుడెల్లనంటే నేనేం సెయ్యను? దాన్ని పువ్వులాగ పెంచాం. నీ సేతుల్లో ఎట్టాం. నిలుపు


With Best Compliments of Leading Opticians of Andhra Pradesh

**FOR ALL VARIETIES OF QUALITY SPECTS**

***CONTACT||Phone : 7197***

# M/s R. R. Rao Opticians

*Gopalareddy Road* **VIJAYAWADA-2**

PRESCRIPTIONS OF DOCTORS WILL BE SUPPLIED
PROMPTLY AND ACCURATELY

తున్నావుకాదు." అంది రత్తమ్మ నిష్ఠూరంగా.

గిరుక్కున్న తిరిగి వెళ్ళిపోయాడు నాగేశ్వరావు. తలుపులు తీసుకుని నవ్వుతూ బయటికొచ్చింది సీతాలు.

తర్వాత — కులపెద్దలమధ్య .... నాగేశ్వరావుకి రెండువందలి రూపాయలు 'తప్పు' ఇచ్చుకుని.... కూతుర్ని మనువు వించి విముక్తిచేశాడు ఎంకడు.

నెలతిరిగేసరికి.... సీతాలికి కొండయ్యకి వైభవంగా పెళ్ళయింది. నాగేశ్వరావు అప్పులు....తీర్చేసి తల్లి నెవరింట్లోనో అప్పజెప్పి వూరొదిలి వెళ్ళిపోయాడు. మిలటరీలో చేశాడన్నారు కొందరు, పోలీసు పనికన్నారు కొందరు ఏమీతెలియదు సీతాలికి....కొండయ్యతో ప్రేమలో.... మునిగిపోయింది.

ఇప్పుడు సీతాలికి చాలా సుఖంగా వుంది బారెడు పొద్దెక్కిగానీ లేవదు. రోజూ హోటల్లోంచి ఇడ్లీలు, పెసరట్లో తెప్పించుకు తింటుంది. ఇష్టమైతే చాకిరేవు కెళ్తుంది. లేకపోతే ఇంటిదగ్గిరుండి కూడూ కూరా ఉడకేస్తుంది. మధ్యాన్నంవేళ ఇరుగు పొరుగు పిల్లల్ని చేర్చుకుని చింతపిక్కలో గచ్చకాయలో ఆడుతూ కూర్చుంటుంది. చీకటి పడేసరికి లేచి ముస్తాబు ప్రారంభిస్తుంది.

"ఆడుదాని మనసెరిసి పాడుచేసేశాడుగానీ— అసలు మా సీతకి కొండయ్యంటె ఎంతిష్టమనుకున్నావు? రోజూ సందేల....ఉడుకు నీళ్ళతో సువాసన సబ్బుతోవుఁకుని తానంచేసి. ఇస్త్రి కోక కట్టుకుని.... పొగ్రడా అదీ రాసుకుని గువ్వలాగ మొగుడి పక్కలోదూరి తొంగుంటది. దాని పేణవూ అయిగా వుంది. మా ప్రేణాలూ అయిగావున్నాయి." రోజూ సీతాలు అత్త కోడలి కబుర్లు అందరితోటీ చెప్పి మురుస్తూ వుంటుంది.

* * *

నాగేశ్వరావుని కానిచేసుకున్నట్టు కలొచ్చి.... సీతాలు అప్పుడప్పుడూ వులిక్కిపడేది నిద్దట్లో.

"ఆతూసు నాకెందుకు?" అని కొండయ్య గుండెల్లోకి జరిగేది.

రోజులూ, వారాలూ, నెలలూ సుఖంగా గడిచిపోతోంటే సీతాలికి పాత భయాలూ, ఏడుపులూ. మరుపువపడ్డాయి. నాగేశ్వరావంటే గుండెల్లో వుండేదడా....



'శ్రీ బాలసుబ్రమణ్యం'

BMF

★ పంపులు —మోటార్లు ★

శ్రేష్ఠమైన లోహాలతో; పనితనంతో; అనుభవంగల నిపుణులచే తయారుచేస్తున్నాము.

విశేషాంశాలు :



* స్వల్ప విద్యుచ్ఛక్తితో అధికంగా మంచినీళ్ళు.
* ఎక్కువకాలం మన్నికకు నమ్మకమైనవి.
* నిశ్శబ్దంగా పనుగు.
* శ్రేష్టమైన తయారి.
* ఖర్చులో తక్కువ.

—: తయారుచేయువారు :—

బాలసుబ్రమణ్యా ఫౌండ్రీ

పటేల్ రోడ్ (Phone No. 24313) కోయంబత్తూరు

— ఆంధ్రప్రదేశ్ ఏజెంట్లు —

అసోసియేటెడ్ ట్రేడర్స్ (దక్కన్) నెం. 8570/2 రాష్ట్రపతి రోడ్ (సికింద్రాబాద్ ఎ.పి.)

బితికూకూడా నెమ్మదిగా తగ్గుముఖం పట్టాయి.

"అదెక్కడున్నాడో!" అని ఏ అర్ధరాత్రో ఒక్కక్షణం.... ఆలోచించేది.

"నాగేసర్రావు ఢిల్లీలో వున్నాడంట. మిలట్రీలో చేరాడంట. అళ్ళమ్మకి వుత్తరం రాశాడు." అన్నారెవరో.


ఆ కబురు విన్నప్పుడు – "అమ్మబాబో, ఢిల్లీ ఎళ్లాడా?" అని ఆశ్చర్యపడింది సీతాలు. నాగేసర్రావు వాళ్ళమ్మకి డబ్బు పంపుతున్నాడు. ఉత్తరాలు రాస్తున్నాడు. ఊళ్లోవాళ్ళు నాగేసర్రావును మునుపటికన్నా గొప్పగా చెప్పుకుంటున్నారు.

"ఆడెంతోడయ్యాడో!" అనుకుంది సీతాలు. సీతాలికీ కొండయ్యకీ పెళ్ళయ్యి ఏడాది దాటింది. అప్పట్నించీ రోజులన్నీ వొక్కలాగే గడుస్తున్నాయి– "తిండీ, నిద్దరా, మొగుడికాడ తొంగోటం.... ఏంటో.... ఇసుకొస్తంది" అని చాలాసార్లు విసుక్కుంది సీతాలు.

"అలా కూకోపోతే ఏదో వొక పని సెయ్యరాదా? సుకంగా గడుస్తది పొద్దు అన్నాడు కొండయ్య"

"నువ్వసేస్తన్నావు. సాల్లే" అని


నేత్ర పరీక్షకు :: కళ్ళజోళ్ళకు




మెట్రో ఆప్టికల్స్

కంటి పరీక్ష నిపుణులు :–

S. రాజా బి.ఏ.ఎల్ ఒ.ఐ.

తాలూక ఆఫీసు ఎదుట

విజయవాడ–2


మూతి తిప్పుకుంది సీతాలు.

మొగుడు హుషారుగా వున్నప్పుడు. సీతాలు చాలాసార్లు అడిగింది – "పుట్టినకాణ్నించీ వొక్కచోటే పడివుస్తున్నాం. ఎప్పుడూ ఈ ఊరేనా? ఎక్కడికన్నా ఎల్దారి బావయ్యా! మెడ్రాసూ, ఏడుకొండలూ, ఢిల్లీ అన్నీ సూద్దారి. ఎపుటీ ఓటిన్నీ ఎప్పుడుసూస్తాం?" అని మారాం పెట్టింది.

మొదట్లో నవ్వేసి ఊరుకున్నాడు కొండయ్య. తర్వాత, తర్వాత కసరటం మొదలెటాడు. "నీకేం మతిలేదంటే? మెడ్రాసంటే కొండంతూరు. అక్కడ పిన్నకారే ఈగల్లాగ ముసురుతుయ్యంట. ఎక్కడేంటి సూడాలో మనకెల్లా తెలుస్తయ్యి?" అన్నాడు.

"నాలుగొంద లట్టుకో. ఎంకటేశుని తీసికెల్దారి"

"ఇప్పుడు నాలుగొంద లెక్కడున్నాయ్యే?"

"అప్పు తేకూడదేంటి?"

"ఏడిశావులే. అప్పుచేసి మెడ్రాసు సూడకపోతే పేణాలుపోతయ్యంటే?"

"ఛీ! నువ్వలాగే అంటావు. పేణాలుంటే సాలున్నకావులుసు. ఒక ముద్దూ ముచ్చటాలేదు. మనకంటా పేదోళ్ళు సెట్టాపట్టాలేసుకుని, సిలుకు సిలుకు గుడ్డలు కట్టుకుని, పాటలు పాడుకుంటా కార్లెక్కి రెయిళ్ళెక్కి ఆయిగా తిరుగుతాయి సినేమాల్లో సూడలేదా?"

"అదంతా యాక్సనే పిచ్చిమొహం దానా!

"అయితేమాత్రం మనం అలాగ ఎందుకుండకూడదూ? అలాగ వుండాలనే గందా అళ్ళు యాక్సను సేశారు? ... ఛీ పాడు! నీ కెవునారూలదు ఎప్పుడూ వ్యవసాయం, కూలీ, డబ్బూ...."

"పోలే! అట్టే పేలకు. మెడ్రాసంటే తాడేపల్లిగూడెం లాగుందనుకోవాలనీకు. మనూరు కరణంగారూ మునసబుగారే సూళ్ళేదు మెడ్రాసు." అన్నాడు కొండయ్య కోపంగా.

సీతాలు కేడుపొచ్చేసింది – "ఇంత మాత్రానికే కసరాలా? పోనీ వొచ్చే ఏడెల్దారి. ఆ పైయ్యేడెల్దారి. అని చెప్పకూడదా?" అని మొహం దించుకుంది.

ఆ రోజంతా నాగేసర్రావు ఆలోచనలు సీతాల్ని ముసురుకున్నాయి. "మునసబుగారూ.... కరణంగారూ కూడా ఎల్లని ఢిల్లీ ఎల్లాడు. ఆడెంత

గొప్పోడే! అవలాడెప్పుడూ గొప్పోడే! ఆడిక న్నీ తెలుసు. కష్టపడి పని సెయ్యాలనేవోడు. అందులో తప్పేంవుంది? ఏంటో అప్పుడు పనంటే కొత్తగాబరాపుట్టేసింది. ఆడికాడేవుంటే ధిల్లి తిప్పేవోడుకాడా? కరమిలా గుండ బట్టి బుద్ధి సెడిపోయింది. పాపం ఆడు నాకోసం అబిమానంతో వచ్చాడు రాను పొమ్మన్నాను. ఎంత బాదపడ్డాడో ఆడికి కోపం ముక్కుమీదుండేదిగానీ.... నెమ్మదిగా సెబితే అన్నీ ఇనేవోడు. ఎందుకయ్యేన్నీ తల్చుకోటం? ఇంక ఈ బతుకింతే." అని దిగులుపడి నిట్టూర్చింది.

ఆ రాత్రి నాగేస్రావుమీద కలవ స్తే ఉలిక్కిపడిలేచి ఏడుస్తూ పడుకుంది సీతాలు. "ఈ ఎదఊళ్ళో.... ఈ మొద్దు మొకం మొగుడితో ఎన్నాళ్ళిలాగ?"

* * *

మిట్టమధ్యాన్నం ఎండ నిప్పులు చెరుగుతోంది. ఈ చెవులోంచి గాడుపా చెవులోకి ఈడ్చికొడుతోంది. ఎక్కడా సాకిరేవు మనటంలేదు. చాకలివాళ్ళంతా అలిసిపోయి చెట్లకింద కూర్చున్నారు. ఉతికారేసిన బట్టలు తాళ్ళనిండా అద్దం బిళ్ళలలాగ మెరుస్తున్నాయి. కొంత మంది తిళ్ళుతిని .... చెట్లనీడల్లో పడుకున్నారు. కొంతమంది కబుర్లాడుకుంటున్నారు.

సీతాలు గానుగచెట్టుకింద చతికిలబడి వాళ్ళత్తతో పేలు చూపించుకుంటోంది.

"పోలీసోడు, పోలీసోడు." అన్నారెవరో, అందరూ అటు చూశారు. ఎవరో కాకీబట్టలమనిషి .... తట్టంత టోపీతో, పెద్దపెద్ద బూట్లతో దర్జాగా అంగలేసుకుంటూ వస్తున్నాడు. అందరూ భయంగా పోకరి మొహాలొకరు చూసుకున్నారు.

సీతాలికేదో అనుమానం వచ్చింది. గుండె గుబగుబలాడింది. చప్పున జుట్టు గోళ్ళతో దువ్వి ముడేసుకుంది.

ఆ మనిషిబాగా దగ్గిరికొచ్చాడు. నెత్తిమీద టోపితీశాడు. అందరికీ పోలిక దొరికింది నాగేస్రావే! నవ్వుతున్నాడు. బాగా బలిశాడు.

"ఒరి, నువ్వంట్రా? ఎవడో వస్తున్నాడని ఆదిలి సత్తన్నాం." అంటూ అందరూ చుట్టూచేరారు.

"ఏంట్రా? ఈ దిరీసులేంటి? ఈ టోపీలేంటి మిల్ట్రీలో సేరావంటగా? ఏం పనిసెయ్యాల? ఎంతిస్తారేంటి?"

"అదంతా తరవాతగానీ ముందు మా అమ్మని చూడాల. ఆకలి మండిపోతంది. ఎవరింటికాడన్నా అన్నం వుంటే పెట్టండి." అన్నాడు నాగేస్రావు గబగబా.

"మా యింటికాడ పేపల పులుసుందిరా!"

"మా యింటికాడ రొయ్యల కూరుందరోయ్."

"అయితే అన్నీ తీసుకురండి. సఫా చేసేస్తా." అని నవ్వాడు నాగేస్రావు.

అతనితో నలుగురైదుగురు ఊళ్లోకి బయల్దేరారు. సీతాలు మతిపోయిందాని లాగ నాలుగడుగులేసింది.

"ఏంటే ఆ ఎర్రిసూపు?" అని కసిరి వెనక్కిలాగింది వాళ్ళత్త.

* * *

సీతాలికి మతిమతిలోలేదు.

నాగేస్రావొచ్చి నాలుగురోజులైంది. వాళ్ళమ్మని తీసుకుపోవటానికి వచ్చాడట. ఆ నాలుగురోజులూ ఎడతెరిపిలేకుండా అడిగిన వాళ్ళందరికీ కబుర్లుచెప్పాడు. సీతాలు వాళ్ళు వీళ్ళూ సెప్పుకుంటోంటే చాలాకబుర్లు విన్నది— నాగేస్రావుకి మిల్ట్రీ వుద్యోగవంట. గవర్నమెంటోళ్ళే అన్ని సదుపాయాలూ సూస్తారంట, సినేమాలు సూపిస్తారంట. ఇద్దంవొస్తే చైనావోళ్ళనీ, పాకిస్తావం ఓళ్ళనీ దోవల్నే సంపినట్టు సంపెయ్యాలంట. నాగేస్రావుకి కానీ కర్చువదంట,


Phones H. O. : 7731
B. O. 86–222

Vijayadurga Auto Sales Corporation

H. O. Governor pet *VIJAYAWADA*-2    B. O. Jawahar Auto nagar *VIJAYAWADA*-7

Suppliers in all kinds of spares for Jeep, Ambassodor. Leyland
T. M. B., Dodge, Bedford J4 & J6 English and American Cars

***OUR SISTER CONCERNS***

For all Tractors and Industrial spares
INDUSTRIAL & AGRICULTURAL Corp—
H. O. Governor pet VIJAYAWADA-2
B. O. Jawahar Auto nagar VIJAYAWADA.7

For all Tyres and Tubes :
VIJAYADURGA TYRE CENTRE
H. O. Governor pet VIJAYAWADA-2
B. O. Jawahar Auto nagar VIJAYAWADA-7

డబ్బంతా దాసేసుకోవచ్చునంట. తిండీ గుడ్డాఅన్నీ గవర్నమెంటోడియ్యే.కొన్నాళ్ళు ఢిల్లీలోవుండి,బొంబాయీ మెద్రాసూ, అన్నీ తిరుగుతారంట."

ఊళ్ళో అందరూ నాగేస్రరావు గొప్పే చెప్పుకొంటున్నారు. నాగేస్రరావు అదృష్టాన్ని తెగ పొగుడుతున్నారు.

కొండయ్య కొంచమంది, "మిలట్రీ ఓడి బతుకెంత! ఎప్పుడుస్తాడో తెలవదు." అన్నాడు. "కాకిలాగ కలకాలం బతికేకంటే అంచలాగ ఆరునెల్లు బతికితే సాలదా?" అందామనుకుంది సీతాలు కసిగా.

సత్తికూడా నాగేస్రరావుని చూచి వచ్చింది. "ఆడు బాగా తెల్లబడ్డాడే! వొళ్ళుపేశాడు. అళ్ళమ్మకొక మంచి కోకతెచ్చాడు.ఇంకా బొమ్మలయ్యీతెచ్చి ఎవళ్లెవళ్ళకో ఇచ్చాడు."అంటూ ఎప్పటికప్పుడు కబుర్లన్నీ సీతాలికిచెప్పింది.

"నా ఊసెత్తాడా? ఎవర్నన్నా నా మాటడిగాడా?" అని ఆరాతీసింది సీతాలు.

"నన్నడగలేదుగానీ, సుబ్బులు సెప్పింది. 'సీత బాగుందా? ఏవన్నా పిల్లలా?' అన్నాడంట."

సీతాలికి కితకితలు పెట్టినట్టయింది. పకపకానవ్వింది.

నాగేస్రరావు తెల్లారగట్ల ....తల్లిని తీసుకుని వెళ్ళిపోతాడని సీతాలువిన్నది కంగారుపడింది.

* * *

ఉన్న నాలుగుసామాన్లూ ఒక పెట్టిలోసర్ది ....రాత్రి పదకొండుగంటల వరకూ అందరితోనూ మాట్లాడి చీకట్నే లేవాలని,పడుకున్నాడు నాగేస్రరావు. మాగన్నుగా నిద్రపట్టింది. ఎవరో కాళ్ళ దగ్గిర నిలబడ్డటయితే, ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు_నిద్రమత్తులో మాట పెగుల్చుకుని "ఎవరదీ?" అన్నాడు గట్టిగా.

"నేను, సీతని."

చటుక్కున లేచికూర్చున్నాడు. ఎగాదిగా చూశాడు.

"ఎందుకొచ్చావు?"

జవాబు చెప్పలేదు. వెక్కివెక్కిపడుతోంది.

"ఏంటా ఏడుపు? ఎందుకొచ్చావు?"

"నేను తప్పేసేశాను. అంతా కొత్త, కాకిరీకి జడిసి ఎల్లిపోయాను."

"సరేలే! అదంతాఎందుకు? ఆడికాడ డబ్బుంది. నాకాడలేదు. అందుకేగదా పారిపోయావు? సుకంగావుండు."

"అలా అనమాకు. నేవిన్లేను. డబ్బుకోసం మోజుపళ్ళేదు. బుద్ధితక్కువయింది. నీ కోసవే ఎయ్యి కళ్ళతో ఎదురుసూస్తన్నాను. నన్నుకూడా నీ ఎంట తీసికెల్లిపో. నీకాడే పడుంటాను. ఇదరం ఆయిగా, సుఖంగాఉందారి. నీమీద పుట్టిడాశెట్టుకొచ్చాను." అంటూ నాగేస్రరావు కాళ్ళదగ్గిర కూలబడింది.

నాగేస్రరావు తెల్లబోయాడు _ "కొండయ్యో?"

"ఆడిమొకం సూడను."

"శస్, నోరుముయ్! నీతీజాతీ లేదేంటే? ఏబ్రాసి ముండలాగ,ఆడికాడికీ నాకాడికీ తిరుగుతూంటావా? ఎవర్నో ఒకర్ని నమ్మాలి. గ్నానం తెచ్చుకుని ఆడితోఅన్నా సుకంగావుండు. నా ఊసెత్తితే వూరుకోను."

సీతాలు బెదిరిపోయింది. బిక్కచచ్చినించుంది.

"ఎళ్ళంక." అన్నాడు నాగేస్రరావు. కదల్లేదు సీతాలు. కొంచెం ధైర్యం కూడగట్టుకొంది.

"లవ్వుసెయ్యటం మనచేతుల్లో వుండదని నువ్వన్లేదా? కొత్త లవ్వు కోసం పాతలవ్వు మరిసిపోవొచ్చుని అన్లేదా?" అంది ఆశగాచూస్తూ.

నాగేస్రరావు ఆశ్చర్యపడ్డాడు. ఎప్పటిసంగతది! కోపంగాఅన్నాడు _ "అదంతా... డబ్బున్నోళ్ళకి. పేదోళ్ళకీ చెల్లుడి ఎనకాడు."

"ఎందుక్కాదు? మరి నాకెందుకు సెప్పలేదు" ఏడ్చింది. ఒక్కక్షణం నాగేస్రరావుకి కోపంపోయింది.


ది మోడరన్

ట్రాక్టర్ సర్వీసు

మెకానిక్:

యస్. రామారావు

అన్ని రకముల ట్రాక్టర్లు, రిపేరీచేసి సకాలములో ఇవ్వబడును.

బస్టాండు రోడ్
గుడివాడ,
కృష్ణా.



Wegreet our patrons With our Happiest Pongal Greetings

MARUTI TRADERS

26-12-6, Gandhinagaram, VIJAYAWADA-3

Agents for : BENSONSWITCHGEAR &

KHOSLA ACCESSORIES etc. etc

మాట్లాడకుండా కూర్చున్నాడు.

"అప్పు దానిమీదకి జారిపోయింది. పల్లిపోయాను. ఇప్పుడు నీమీదే పెన్నెయ్య నా ప్రాణాలన్నీ. ఎందుకు తీసికెళ్లావు?" ఏడుస్తోనే వుంది.

నాగేశ్వర్రావు నెమ్మదిగా చెప్పాడు — "నామాట వింటావో, నేనూ ఉంకోపిల్లా ప్రేమించుకున్నాం నిన్ను తీసికెళ్ళి ఏ గంగలో దింపమంటావు?" అన్నాడు కొంచెం వెటకారంగా.

సీతాలు దిమ్మెరపోయి వించుంది కాస్సేపు — "వెళ్ళంక, ఎవరన్నా చూస్తారు. ఆ రోజులన్నీ మర్చిపో. సుబ్బరంగావుండు."

"సుబ్బరంగానో, పెబ్బరంగానో బతుకుతాల్లే సావను. ఎప్పుడన్నా ఈ ముండమాట తనువుకి తెచ్చుకో." చరచరా వెళ్ళిపోయింది రోడ్డుమిదకి.

చింతచెట్టు నీడలోకి తప్పుకున్న కొండయ్య సీతాల్ని కొంతదూరం నడవనిచ్చి పెద్దపులిలాగ మీదపడ్డాడు. చెంపలు వాయించాడు. జుట్టుపీకాడు. గుద్దులేశాడు. కాళ్ళాసేతులా కుమ్మాడు బూతులు తిట్టి...." ఇదింటే నీ యవ్వారం? చెప్పు.... ఆకికాడ కెందుకెల్లావో చెప్పు." అని నిలదీశాడు.

సీతాలు దిక్కుచచ్చిపోయింది ఏడవటం మర్చిపోయింది— "అణ్ణోసారి సూదారని...." "అంతేనా? అణ్ణ తీసికెల్లిపొమ్మని అడగలేదా? నా మొకం సూడనని చెప్పలేదా? మాటాడవేం? అన్నీ ఇన్నాను. సీ! సిగ్గుమాలిందానా! పెడబుట్టావే తల్లి కడుపున పో! ఎక్కడికి పోతావో.... ఎవడితో లేగిసిపోతావో పో! ఇంటికిరాకు.... నీ మొకం సూపించకు." అని రౌద్రంగా వెళ్ళిపోయాడు కొండయ్య.

సీతాలు చాలాసేపు చింతచెట్టుకింద చీకట్లోనే....నించుంది చెర్లోపడి చచ్చి అందరిమీద కసితీర్చుకొమ్మని....మనసు రెచ్చగొడుతోంది.

ఊరు నిద్దట్లోపడి నిద్దరపోతోంది. ఇళ్ళమీదా, వాకిళ్ళమీదా, చెరువుమీదా, చేలమీదా....వెన్నెల విరగకాస్తోంది.

ఆ సాయంత్రం వేళ వూళ్ళోకి వుప్పుబండి తోలుకొచ్చిన ఆసామీ చాకిరేవొద్దున, బండివిప్పి ఎడ్లని కట్టేసి, తింటేతిని గడ్డిలో పడుకున్నాడు. అర్ధరాత్రి మెలుకువచ్చి.... చుట్ట కాలుస్తూ. చుట్టూ చూస్తూ కూర్చున్నాడు "ఎయ్! ఎవరా మడిసి?" అని కేకపెట్టాడు దూరంగా తెల్లచీర మనిషినిచూసి.

ఉలుకూ పలుకూలేదు.

గబగబాలేచి దగ్గరికి వెళ్లాడు. "ఎవరున్నవ్వు?" చెరువుగట్టున నించున్న సీతాలు తప్పుచేసిందానిలాగ అంది— "నేను సాకలోళ్ళ పిల్లని .... వూరికేవొచ్చాను." ఆ రెండు మాటలకే కంఠం గజగజ వొణికింది — బండి మనిషి వెటకారంగా నవ్వాడు. "ఇలాంటేల లేగిసొచ్చినావు. తెల్లకోకా అదీ కట్టుకున్నావు. బితుకుబితుగ్గా మాట్లాడుతున్నావు ఎవణ్ణన్నా పేమించినావేంటి? తత్తాననిచెప్పి మాయసేశాడా?"

బిత్తరపోయింది సీతాలు.

బండిమనిషి సీతాలుమీదకి జరిగి మొహంలో మొహం పెట్టాడు— "ఏంటాలోచిత్తన్నావు? ఆడింకరాడు నాకాడికిరా! రూపాయిత్తాను. భయంలేదులే. ఎవ్వరూలేరు." అని కావలించుకున్నాడు.

సీతాలికి భయమేసి విడిపించుకోబోయింది బండిమనిషి పట్టు వదల్లేదు. ఉత్సాహంగా నవ్వుతూ— "ఎవణ్ణి పేమించినా వొకటే పిల్లా! రూపాయెట్టి సినేమా కెలుగాని" అంటూ బలవంతంగా సీతాల్ని బండిపీడలోకి లాక్కుపోయాడు.


JANYAM TYPEWRITER MART

H. O. VIJAYAWADA-2 — B. O. MACHILIPATNAM

Durga agraharam — Khojjilipet

Phone No 3521 — Phone No. 6 5 2

(GOVERMENT APPROVED MECHANICS)

Repaiers and Rubuilders of all makes of Typewriters and Duplicators.



Phone: No. 7016

SUNDARAM ELECTRICALS,

Opp Taluk Office Besant Road
Gandhi Nagar, VIJAYAWADA-3

Dealers in : All kinds of Electrical Goods,
Suppliers & Contractors

CUSTOMERS SATISSPACTION IS OUR MOTTO